ప్రజాశక్తి

బుధవారం 7 డిసెంబర్ 2022 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

జాతాలో మాట్లాడుతున్న ఆల్‌ఇండియా కిసాన్ జాయింట్ సెక్రటరీ కృష్ణప్రసాద్

వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించకుండా

ప్రత్యేక చట్టం తేవాలి

- ఫసల్ బీమా కార్పొరేట్ కంపెనీల కోసమే..
- ఆల్ ఇండియా కిసాన్ జాయింట్ సెక్రటరీ కృష్ణప్రసాద్

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించకుండా పార్లమెంట్‌లో ప్రత్యేక చట్టం తేవాలని ఆల్‌ఇండియా కిసాన్ జాయింట్ సెక్రటరీ కృష్ణప్రసాద్ డిమాండ్ చేశారు. కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా పథకం కార్పొరేట్ వ్యవస్థలకేనని, రైతులకు కాదని పేర్కొన్నారు. తెలంగాణలోని జానగాం దొడ్డి కొమరయ్య అమరవీరుల స్థూపం నుంచి రైతు జాత యాత్ర దోర్నాలకు చేరుకుంది. రైతుసంఘం ఆధ్వర్యంలో రైతులు ఈ యాత్రకు మంగళవారం ఘనస్వాగతం పలికారు. అనంతరం స్థానిక నటరాజ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకం కేవలం కార్పొరేట్ సంస్థలకే ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్రంతో పాటు దేశంలో ఎక్కడా రైతులకు ఉపయోగపడటం లేదన్నారు. రూ.4.50 లక్షల కోట్లు రైతుల రుణమాఫీ చేయాలని, కార్పొరేట్ వ్యవస్థలకే రుణమాఫీలు చెల్లుతాయా? రైతులకు చెల్లవా.? అని విమర్శించారు. దేశవ్యాప్తంగా రైతులు, వ్యవసాయ కూలీలతో ఏప్రిల్ ఐదున ఢిల్లీలో బహిరంగ సభ జరుగుతుందని, కేంద్రం గడగడలాడే విధంగా సభ జరుగుతుందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పట్ల చిన్నచూపు చూస్తున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం తమది రైతు ప్రభుత్వం అంటారని, రైతుల గురించి ఎక్కడా పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. వెలుగొండతో పాటు అనేక నీటి ప్రాజెక్టులపై పురోగతి ▶ 2లో

సిపిఐ కార్యాలయంలో

ఆకతాయిల అరాచకం

- కార్యాలయానికి మతిస్థితిమితం లేని మహిళను తీసుకెళ్లి అఘాయిత్యం.!
- బీరు తాగి.. కార్యాలయానికి నిప్పు..!
- దగ్ధమైన ఫర్నీచర్

సిపిఐ కార్యాలయంలో దగ్ధమైన ఫర్నీచర్

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణంలోని కోర్టు కూడలిలో ఉన్న భారతీయ కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) కార్యాలయంలో మంగళవారం అర్ధరాత్రి ఆకతాయిలు అరాచకం సృష్టించారు. ఓ మతిస్థిమితం లేని మహిళను కార్యాలయానికి తీసుకెళ్లి.. అఘాయిత్యానికి పాల్పడ్డారు. అక్కడే బీరు తాగి.. బిర్యానీ తిన్నారు. ఈ నేపథ్యంలో సిగరెట్ తాగి పడేశారో.. లేదా కావాలనే చేశారో తెలియదు గానీ కార్యాలయానికి నిప్పంటుకొని అందులో సామగ్రి దగ్ధమైంది. కార్యాలయంలో బీరు సీసాలు, బిర్యానీ ప్యాకెట్ల కవర్లు లభించడంతో గుర్తుతెలియని ఆకతాయిల పనేనని పోలీసులు అనుమానిస్తున్నారు. మతిస్థిమితం లేని రాజస్తాన్‌కు చెందిన మహిళను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట ఈ ఘటన చోటు చేసుకోవడంతో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. నిందితుల కోసం బృందాలుగా గాలింపు చేపట్టారు.

పట్టణ నడిబొడ్డున కోర్టు సెంటరులో గల సిపిఐ కార్యాలయంలో గుర్తుతెలియని వ్యక్తులు మంగళవారం అర్ధరాత్రి ప్రవేశించారు. కార్యాలయానికి దక్షిణం వైపున ప్రహరీగోడ కూలిపోయింది. అక్కడి నుంచి లోపలికి ప్రవేశించి కార్యాలయ తలుపులు బండరాళ్లతో పగలగొట్టి లోపలికి ప్రవేశించారు. అకతాయిలు వెంట తెచ్చుకున్న బీరు, బిర్యానీలతో ఎంజాయ్ చేసినట్లు అక్కడి పరిస్థితులను బట్టి తెలుస్తోంది. సిపిఐ కార్యాలయానికి చుట్టుపక్కల నివాసాలు లేవు. ప్రభుత్వ కార్యాలయాలు, కోర్టులు తప్ప. దీంతో జన సంచారం లేకపోవడంతో అకతాయిలు ధైర్యంగా లోపలికి వెళ్లగలిగారు. మార్కాపురం పట్టణంలో మతిస్థిమితం లేక తిరుగుతున్న రాజస్తాన్‌కు చెందిన ఓ మహిళను కూడా అకతాయిలు వెంట తెచ్చుకున్నట్లు తెలిసింది. అకతాయిలు సామూహికంగా అత్యాచారానికి పాల్పడ్డారా.? లేదా.? అనే విషయం పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది. ఆకతాయిలు సిగరెట్ పీకలను ఆర్పకుండా విసిరివేశారో, లేక నిజంగానే నిప్పు పెట్టారో తెలియదు గానీ.. కార్యాలయంలో మంటలు వచ్చి.. టీవీతో పాటు ఫర్నీచర్ దగ్ధమైంది. థర్మాకోల్ సీట్లతో చేసిన పై కప్పు సీలింగ్ ఎందుకూ పనికిరాకుండా పోయింది. సుమారు రూ.2 లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు అంచనా. ఘటనా స్థలాన్ని మార్కాపురం సిఐ ఎం.భీమానాయక్, పట్టణ ఎస్ఐ శశికుమార్ పరిశీలించారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి అందె నాసరయ్య, పట్టణ కార్యదర్శి షేక్ ఖాశిం ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనను అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులూ ఖండించారు.

జిల్లా పురోభివృద్ధికి

సమన్వయంతో కృషి చేయాలి

డిఆర్‌సిలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొట్టు సత్యనారాయణ

డిఆర్‌సిలో మాట్లాడుతున్న మంత్రి కొట్టు సత్యనారాయణ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఇంటింటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు తీసుకు వెళుతూ జిల్లా పురోభివృద్ధికి అధికారులంతా సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొట్టు సత్యనారాయణ కోరారు. జిల్లా అభివృద్ధి మండలి సమీక్ష సమావేశం మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన సమావేశపు హాలులో జరిగింది. జిల్లా సమీక్ష మండలి సమావేశంలో 13 శాఖలపై సుదీర్ఘంగా చర్చించారు. వ్యవసాయ రంగంపై ఆధారపడిన జిల్లాలో పంటల ఉత్పత్తి పెరగడానికి సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. జిల్లాలో జరుగుతున్న అభివద్ధి పనులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని అధికారులకు మార్గనిర్దేశం చేశారు. ధాన్యం సాగు చేస్తున్న రైతులకు మద్దతు ధర కల్పిస్తూ బాపట్ల జిల్లాలో 1.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు అన్ని చర్యలూ తీసుకుంటున్నామన్నారు. ఇందుకోసం రైతు భరోసా కేంద్రాల వద్ద గోతాలు సిద్ధంగా ఉంచామన్నారు. ఎంపీ ల్యాడ్స్ కింద చేపట్టిన అభివద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. రహదారుల నిర్మాణంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో ఉంచాలన్నారు. నిధులు మంజూరు అయినప్పటికీ నిర్మాణాలు చేపట్టకపోతే అధికారులు చూస్తూ ఉంటారా? అని అసహనం వ్యక్తం చేశారు. జగనన్న కాలనీలో భూమి చదును చేయాలన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో ఆక్వా సాగుకు డిమాండ్ తగ్గటంతో ఆక్వా రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. బాపట్ల జిల్లాలో ఆక్వా పార్కు నిర్మాణానికి తక్షణం భూ సేకరణ చేయాలని ఆదేశించారు. ప్రాధాన్యత భవనాల నిర్మాణ పనులు త్వరగా జరిగేలా చూడాలన్నారు. రానున్న వేసవి కాలానికి తాగునీటిని అందించడం లక్ష్యంగా జలజీవన్ మిషన్ పనులు చేపట్టాలన్నారు. బాపట్ల జిల్లా కేంద్రంలో వైద్యులు అందుబాటులో లేకపోతే పేద ప్రజలకు వైద్యం ఎలా అందుతుందని మంత్రి ప్రశ్నించారు.

ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు అమలు చేస్తున్న అభివద్ధి కార్యక్రమాలను ప్రజాప్రజాప్రతినిధుల దృష్టికి తీసువెళ్లాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున తెలిపారు. నియోజకవర్గాల్లో జరిగే అభివృద్ధి కార్యక్రమాలు ప్రజా ప్రతినిధులకు చెప్పడం లేదన్నారు. ముఖ్యంగా జలజీవన్ మిషన్ పనులపై పర్యవేక్షణ లేదన్నారు. ప్రజలను సంప్రదించకుండా ప్రజా ప్రయోజనాలను పక్కనపెట్టి పనులు చేయడం ద్వారా నష్టం జరుగుతుందన్నారు. చెరువుల సొసైటీలు నిర్వహణ సక్రమంగా లేదని, ప్రతి ఏటా ఆడిట్ చేయాలని సూచించారు. ప్రభుత్వ వైద్యశాలలో సాయంత్రం మూడు గంటల తర్వాత వైద్యులు ఉండటం లేదన్నారు. నిజాంపట్నం ఓడరేవు అభివద్ధి పనులు వేగంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ కోరారు. ఆక్వా పార్క్ నిర్మాణంలో భూసేకరణ అడ్డంకులు ▶ 2లో

తుపాను హెచ్చరిక

- బంగాళాఖాతంలో అల్పపీడనం వాయుగుండంగా మారే అవకాశం
- జిల్లాలో 8 నుంచి భారీ వర్షాలు పడే అవకాశముందన్న ఐఎండీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఆగ్నేయ బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడన ద్రోణి మరింత బలపడినట్టు భారత వాతావరణ విభాగం (ఐఎండీ) తెలిపింది. మంగళవారం సాయంత్రానికి ఇది క్రమంగా వాయుగుండంగా మారే సూచనలు ఉన్నట్టు వెల్లడించింది. వాయువ్య దిశగా కదులుతూ కోస్తాంధ్ర-తమిళనాడు తీరానికి దగ్గరగా వస్తూ మరింత బలపడి 8వ తేదీ ఉదయానికి తుఫాన్‌గా మారే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. దక్షిణ కోస్తాంధ్ర-తమిళనాడు తీరాలకు దగ్గరగా తుఫాన్‌గా మారిన అనంతరం తీవ్ర ప్రభావం చూపే సూచనలు ఉన్నట్టు స్పష్టం చేసింది. వాయుగుండం ప్రభావంతో 7వ తేదీ సాయంత్రం నుంచి తమిళనాడు, దక్షిణ కోస్తాంధ్ర జిల్లాలు, రాయలసీమల్లో మోస్తరు నుంచి విస్తారంగా వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయి. అలాగే 8 నుంచి 10వ తేదీ వరకు దక్షిణ కోస్తా, తమిళనాడులో భారీ వర్షాలు కురిసే అవకాశముంది. ప్రకాశం, బాపట్ల జిల్లాల్లోనూ భారీ వర్షాలకు ఆస్కారమున్నట్టు ఐఎండీ వెల్లడించింది. 7 నుంచి 10వ తేదీ వరకు మత్స్యకారులు ఎవరూ చేపల వేటకు వెళ్లొద్దని హెచ్చరికలు జారీ చేశారు.

అధికారులతో మాట్లాడుతున్న మంత్రి సురేష్

ఎస్ఎస్ ట్యాంకు గండి పరిశీలన

ప్రజాశక్తి-త్రిపురాంతకం

మండలపరిధిలోని నడిగడ్డ ఎస్ఎస్ ట్యాంకుకు పడిన గండిని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ మంగళవారం ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ మర్దన్ అలితో గండి పడటానికి కారణాలకు గురించి మంత్రి చర్చించారు. యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలన్నారు. ఎస్ఎస్ ట్యాంకు ద్వారా నీరు సరఫరా అయ్యే 15 గ్రామాల ప్రజలకు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసి నీటిని సరఫరా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్, ఆర్‌డబ్ల్యుఎస్ డిఇ రామకృష్ణ, ఎంపిపి కోట్ల సుబ్బారెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధికి సమన్వయంతో కృషి చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

తొలగించాలన్నారు ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు రైతుల నుంచి పూర్తిగా దాన్యం కొనుగోలు జరిగే అధికారులు చర్యలు తీసుకోవాలని ఏపీ లెజిస్లేటివ్ చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు కోరారు. సమావేశంలో జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, గుంటూరు జిల్లా పరిషత్ ఛైర్మన్ హెంర్రీ క్రిష్టినా, చీరాల శాసనసభ్యులు కరణం బలరామకష్ణమూర్తి, బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి, కలెక్టర్ కె విజయకష్ణన్, జిల్లా సంయుక్త కలెక్టర్ కె శ్రీనివాసులు, డిఆర్‌వో కె లక్ష్మి శివజ్యోతి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రత్యేక చట్టం తేవాలి

(మొదటిపేజీ తరువాయి)

లేదన్నారు. గత రెండు సంవత్సరాలుగా జిల్లాలో మిరప పంట రైతులు భారీగా నష్టపోతున్నారని, ఒక పక్క నీరు లేదని, మరో పక్క నీరు ఉన్న రైతులు తెగుళ్లతో విలవిలలాడుతున్నారని పేర్కొన్నారు. రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే మోటర్లకు మీటర్లను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెలుగొండకు రూ.1500 కోట్లు కేటాయించి వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి సాగర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగాన్ని నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ వ్యవస్థలకు దోచి పెడుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఏఐకెఎస్ మేనేజర్ ప్రకాశం మాస్టర్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకట్రావు, అధ్యక్షులు గాలి వెంకటరామిరెడ్డి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డికెఎం రఫీ, రైతుసంఘం నాయకులు దుగ్గెంపూడి తిరుపతిరెడ్డి, పాపిరెడ్డి, షేక్ ఖాసిం, సుబ్బారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, గోపిదేశి మల్లయ్య, గాలి వీరారెడ్డి, ఏడుకొండలు, గణేష్‌రెడ్డి, పిచ్చయ్య, ఏసేబు, రైతుసంఘం నాయకులు పాల్గొన్నారు.

మినుము రైతుల్లో ఆందోళన

ప్రజాశక్తి-పొన్నలూరు

మండల పరిధిలోని రైతులు సుమారు 400 హెక్టార్లలో మినుము పంట సాగుచేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు పైరు భాగా పెరిగి పూత దశకు వచ్చింది. ప్రస్తుతం వాతావరణం అనుకూలించక పోవడంతో మినుము పంటకు బూడిద, పండు తెగుళ్ల సోకడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. పంట చేతి కందే దశలో పైరుకు తెగుళ్ల సోకడంతో రైతులు అమోమయానికి గురవుతున్నారు. ఏమి చేయాలో అర్థం కాక లబోదిబో మంటున్నారు.

సచివాలయ వ్యవస్థతో సంక్షేమపాలన : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-కొనకనమిట్ల

రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించేందుకే సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టినట్లు మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి తెలిపారు. కొనకనమిట్లలో పగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడపగడపకూ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు స్థానికంగా నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అంతర్గత రహదారులు అధ్వానంగా ఉన్నాయన్నారు. కొది వర్షానికి రహదారులు మాగాణిని తలపిస్తున్నాయని తెలిపారు. పలుకుబడి కలిగిన వారికే సంక్షేమ ఫలాలు అందుతున్నాయని మహిళలు వాపోయారు. గ్రామంలో నీటి సమస్య ఉందని, సాగర్ నీరు సక్రమంగా సరఫరా కావటం లేదని మహిళలు ఎమ్మెల్యే దష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులురెడ్డి, ఎంపిపి మోరబోయిన మురళీకష్ణ, జడ్‌పిటిసి అక్కిదాసరి ఏడుకొండలు, వైసిపి కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, సర్పంచి సిగినం లక్ష్మీ తిరుపతమ్మ, మాజీ మండల కన్వీనర్ రాచమల్ల వెంకట్రామిరెడ్డి, తహశీల్దారు ప్రసాద్‌రావు, ఎంపిడిఒ జనార్ధన్, ఎపిఎం కె.గోపాలకష్ణారెడ్డి, ఎపిఒ శ్రీనివాసరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు కామసాని వెంకటేశ్వరరెడ్డి, వెలుగొండ దేవాలయం ఛైర్మన్ తిరుపతిరెడ్డి, జిల్లా స్టీరింగ్ కమిటీ ఎస్‌సి సెల్ నాయకుడు చిలుకూరి కోటేశ్వరరావు, ఎస్‌సి సెల్ మండల నాయకుడు బోదాల తామస్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు తాసిరెడ్డి చిన్నవెంకటరెడ్డి, నాయకులు సురవరపు వెంకటరెడ్డి, కళ్ళం దిబ్బారెడ్డి, పొనుగోటి కొండారెడ్డి, యక్కండి తిరుపతిరెడ్డి, పగడాల వెంకటేశ్వర్లు, సిగినం ఏడుకొండలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గడప గడపకూలో ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి

అవినీతికి అడ్డాగా వైసిపి పాలన : కందుల

ప్రజాశక్తి-మార్కాపురం

రాష్ట్రంలో వైసిపి పాలన అవినీతికి అడ్డాగా సాగుతోందని టిడిపి మార్కాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే కందులనారాయణరెడ్డి ఆరోపించారు. మున్సిపాలిటీలోని 1,7వ వార్డుల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ సిఎం జగన్ పాలన అంతా ఏకపక్షంగా సాగుతోందన్నారు. దీంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు షేక్ మౌలాలి, పట్టణ ప్రధాన కార్యదర్శి కొప్పుల శ్రీనివాసులు, టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున రావు, టిడిపి ఒంగోలు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి వెంకటసత్యానారాయణ, డి.మస్తానయ్య, ఎల్.శ్రీనివాసరావు, మాజీ జడ్‌పిటిసి కందుల రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. **కనిగిరి :** వైసిపి పాలనలో బీసీలకు అన్యాయం జరుగుతుందని మున్సిపల్ బిసిసెల్ అధ్యక్షుడు చింతలపూడి తిరుపాలు విమర్శించారు. బీసీ సెల్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ఎఒకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు నంబుల వెంకటేశ్వర్లు, నాయకులు ఆర్‌వి నారాయణ, బారాయిమాం, షేక్ ఫిరోజ్,షేక్ అహ్మద్ పాల్గొన్నారు. **గిద్దలూరు :** వైసిపి పాలనలో బీసీలకు జరుగుతున్న అన్యాయాలు, దాడులను ఖండిస్తూ టిడిపి బీసీ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జగన్ రెడ్డి పాలనలో బీసీలకు ఒక్క సంక్షేమం పథకం కూడా అందలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు కౌన్సిలర్ బిల్లా రమేష్ యాదవ్, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు బూనబోయిన చంద్రశేఖర్ యాదవ్, ఐటిడిపి రాష్ట్ర కార్యదర్శి దూదేకుల దస్తగిరి,బుజ్జి, మండ్ల శ్రీనివాస్, సాయినాధ్ పాల్గొన్నారు. **కొనకనమిట్ల :** రాష్ట్ర జనాభాలో 50శాతం పైగా ఉన్న బీసీలకు అన్యాయం చేయటం దారుణమని టిడిపి మండల అధ్యక్షుడు మోరబోయిన బాబూరావు అన్నారు. ఇదేం కర్మ బీసీలకు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ మండల అధ్యక్షుడు అంకాల రోశయ్య, మాజీ అధ్యక్షుడు కనకం నరసింహారావు, నాయకులు పెరిగే రత్నం, కోడె గురవయ్య, వి.తిరుపతిరెడ్డి, రాగి వీరాంజనేయులు, కాశిరావు పాల్గొన్నారు. **మద్దిపాడు :** సిఎం జగన్‌మోహన్‌రెడ్డి బటన్ నొక్కడం కాకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని ఎస్ఎన్‌పాడు మాజీ ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ విమర్శించారు. మండల పరిధిలోని నాగన్నపాలెం గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని టిడిపి మండల అధ్యక్షుడు ఎం. జయంత్‌బాబు అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి కాకర్ల విజయ్, ప్రధాన కార్యదర్శి రామలింగం, వెల్లంపల్లి ఎంపిటిసి భవాని, శ్రీనివాసరావు, ఉమామహేశ్వరరావు, రమేష్ బాబు, గోపీచంద్, ప్రభుదాసు పాల్గొన్నారు

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

కార్మికులకు జీతాలు ఇప్పించాలని ఎమ్మెల్యేకు వినతి

దర్శి : పారిశుధ్య కార్మికులకు 12 నెలలుగా పెండింగ్‌లో ఉన్న బకాయి వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎమ్మెల్యే డాక్టరు మద్దిశెట్టి వేణుగోపాల్‌కు సిఐటియు దర్శి నియోజకవర్గ కార్యదర్శి తాండవ రంగారావు ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ అధికారులు, సర్పంచులతో చర్చించి పారిశుధ్య కార్మికులకు బకాయి వేతనాలు ఇప్పించాలని కోరారు. వేతనాలు ఇవ్వకపోవడంతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. స్పందించిన ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ మాట్లాడుతూ జిల్లా కలెక్టరుతో మాట్లాడి సమస్యను పరిష్కారిస్తామని తెలిపారు. ఎంపిడిఒ కె. కుసుమకుమారితో మాట్లాడి వెంటనే పారిశుధ్య కార్మికులు వేతనాలు ఇప్పించే విధంగా చూడాలని ఎమ్మెల్యే ఆదేశించారు ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఇస్మాయిల్, గంగయ్య, ఆరోన్, బాలగురవయ్య, ఎడ్జర్, ఆనందరావు, ఇసాక్, వెంకటస్వామి పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల ధర్నా

ముండ్లమూరు : పారిశుధ్య కార్మికులకు బకాయి వేతనాలు ఇవ్వాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో ఎంపిడిఒ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకుడు బోడపాటి హనుమంతరావు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు 12 నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని తెలిపారు. దీంతో వారి జీవనం కష్టంగా మారినటఉల తెలిపారు. అనంతరం ఇఒఆర్‌డి ఓబులేషుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు అర్జీ ఇస్తున్న సిఐటియు నాయకులు

భూహక్కు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే

రైతులకు భూహక్కు పత్రాలు అందజేత

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకే జగనన్న శాశ్వత భూ సంరక్షణ పథకాన్ని ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టినట్లు ఎమ్మెల్యే కె. నాగార్జున రెడ్డి తెలిపారు. స్థానిక తహశీల్దారు కార్యాలయ ఆవరణంలో వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు సంరక్షణ పథకం కింద సర్వే పూర్తయిన రైతులకు భూహక్కు పత్రాలను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 100 సంవత్సరాల తర్వాత రాష్ట్రంలో భూముల రీ సర్వే ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. ఈ సర్వే పూర్తి అయితే ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. రైతుల మధ్య సరిహద్దు తగాదాలు తొలగిపోతాయని తెలిపారు. భూహద్దు విషయంలో ఎలాంటి ఇబ్బంది ఉందని తెలిపారు. అదేవిధంగా భూములు విక్రయించిన వారికి, కొనుగోలు చేసిన వారికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు. ఖచ్చితమైన భూహద్దులు ఏర్పాటు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు శ్రీనివాసరావు, ఎంపిపి పోరెడ్డి అరుణ చెంచు రెడ్డి, జడ్‌పిటిసి నారు బాపన్ రెడ్డి, ఎంపిడిఒ తోట చందన, మండల విస్తరణాధికారి రామ్మోహన్ రెడ్డి, డిప్యూటీ తహశీల్దారు షేక్ పర్వీన్,ఆర్ఐ రమణయ్య, రెవెన్యూ సిబ్బంది శివరాంపురం గ్రామ సచివాలయ సబ్ రిజిస్ట్రార్ రంగారెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీసు

నా క్లయింటు అయిన పత్తిపాటి ప్రసాద్, తండ్రి : వెంకటేశ్వర్లు, నివాసము : టంగుటూరు గ్రామము మరియు మండలం, ప్రకాశం జిల్లా నుండి సంజాయిషీ పొంది యావన్మంది ప్రజానీకానికి ఈ క్రింద పేర్కొనబడిన నోటీసు ఇవ్వడమైనది. నా క్లయింటు తెలియజేయునది ఏమనగా ఒంగోలు సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్ నందు 2009 లో తన తండ్రిగారైన పత్తిపాటి వెంకటేశ్వర్లు నుండి సెటిల్‌మెంట్ డీడ్ ద్వారా రిజిస్టర్ కాబడిన దస్తావేజు నెం.5430 ద్వారా ఈ దిగువ పేర్కొన్న తన ఆధీనంలో ఉన్న ఆస్తిపై సంపూర్ణ యాజమాన్య హక్కులు కలిగి ఉన్నారు. సదరు ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ లింకు దస్తావేజులు నెం.1102 ఆఫ్ 1971 మరియు 519 ఆఫ్ 1969 పోయినవని, అన్ని చోట్ల వెతికిననూ దొరకలేదని ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్‌లోని పోలీస్ ఆఫీసర్‌కు కంప్లైంట్ ఇచ్చియున్నందున సదరు పోలీసు వారు తగు విచారణ తదనంతరం దస్తావేజులు దొరకలేదని ది.06-03-2021న సర్టిఫికెట్ జారీచేసియున్నారు. నా క్లయింటు లోన్ నిమిత్తమై క్రింద పేర్కొనబడిన ఆస్తిని కెనరా బ్యాంక్ వారికి హామీగా ఉంచుటకు సంప్రదించి ఉన్నారు. ఇందుమూలముగా యావన్మంది సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా సదరు ఆస్తిపై ఏ వ్యక్తికైన లేదా వ్యక్తులకైనా ఏవిధమైన అభ్యంతరము లేదా క్లైయిమ్ లేదా ఎలాంటి ఆసక్తి ఉన్న లేదా పైన పేర్కొనబడిన డాక్యుమెంట్స్ దొరికినా, దయచేసి ఈ క్రింద పేర్కొనబడిన సంతకందారుని వ్యక్తిగతంగా గాని లేదా అడ్వకేట్ ద్వారా గాని సంబంధిత అన్ని డాక్యుమెంట్స్‌తో నోటీసు ప్రచురణ తేది నుండి 15 రోజులలోగా సంప్రదించవలెను. లేనిచో దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిపై నా క్లయింటుకు ఏ విధమైన ఆక్షేపణలు, అభ్యంతరములు లేవని, సదరు సంబంధిత దస్తావేజు కూడా దొరకలేదని భావించవలసి వస్తుంది. నిర్ణీత గడువు దాటిన తరువాత సదరు షెడ్యూలు ఆస్తికి సంబంధించి వచ్చు ఏవిధమైన క్లెయిమ్స్ నా క్లయింట్‌కు గాని, కెనరా బ్యాంక్ వారికి గాని చట్టబద్ధపరచలేవు.

షెడ్యూలు ఆస్తి : ప్రకాశం జిల్లా, టంగుటూరు గ్రామము మరియు మండలం, ట్రంక్ రోడ్‌కు తూర్పువైపునగల, టంగుటూరు లోని సర్వే నెం.1247/సి, అసెస్‌మెంట్ నెం.2108, డోర్ నెం.13-24 నందు మొత్తం ఎ.2-88 సెంట్ల విస్తీర్ణముగల భూమిలో ఎ.0-37.1/2 సెంట్లు లేదా 1815 చ॥గ॥లు లేదా 1517.34 చ॥మీ॥ల విస్తీర్ణముగల భూమి అందులోని ఆర్.సి.సి. బిల్డింగ్, టుబాకో గోడౌన్, అజ్‌బెస్టాస్ షీట్ షెడ్లుకు సంబంధించిన ఆస్తికి హద్దులు : తూర్పు : రైల్వే వారికి చెందిన భూమి; దక్షిణం : నార్నె రంగారావు మరియు ఇతరులకు చెందిన ఆస్తి; పడమర : ట్రంక్ రోడ్డు; ఉత్తరం : కంచర్ల వెంకటేశ్వర్లు మరియు ఇతరులకు చెందిన ఆస్తి.

చల్లా వెంకటప్పారెడ్డి, న్యాయవాది,
డోర్ నెం.24-1-19, పాత గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురు,
ఒంగోలు, ప్రకాశం జిల్లా. ఫోన్ : 9848044909.

ఉద్యోగోన్నతి అమలు చేయాలి

ప్రజాశక్తి-బల్లికురవ

స్కూల్ అసిస్టెంట్, సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయులకు ఉద్యోగోన్నతి కల్పించి రెండు నెలలు అయినా ఇప్పటికీ అమలు చేయకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పి సర్వోత్తమరెడ్డి, చింతల సుబ్బారావు ఒక ప్రకటనలో విమర్శించారు. ముందుగా బదిలీలు నిర్వహించి పదోన్నతి పొందిన వారికి స్థానాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు బోధనేతర పనులు తగ్గించడం అభినందనీయమని, అదే సందర్భంలో నాడు నేడు, రోజువారీ యాప్‌ల నిర్వహణ నుంచి కూడా తప్పించి బోధన కార్యక్రమాల నాణ్యత పెంచాలని వారు కోరారు. నెల వారి జీతం ఇవ్వడం బాగా ఆలస్యం అవుతుందని, ప్రతి నెలా ఒకటో తేది ఇచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలని వారు ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

వ్యకాస మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-పర్చూరు

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు ఈ నెల 8,9,10 తేదీల్లో విజయనగరంలో జరుగుతాయని ఏఐకెఎస్ బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు బండి శంకరయ్య తెలిపారు. ఈ సందర్భంగా పర్చూరు మండల ప్రజాసంఘాల కార్యాలయం వద్ద పర్చూరు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డి చినదాసు, ఎం డేవిడ్, కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-పర్చూరు

పర్చూరు నియోజకవర్గంలోని వివిధ ప్రజా సమస్యలను సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొట్టు సత్యనారాయణ, రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు దృష్టికి వైసిపి పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త రావి రామ నాథంబాబు తీసుకువెళ్లారు. బాపట్ల జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా డిఆర్‌సి మంగళవారం జరిగింది. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

ప్రత్యేక పూజల్లో రామనాథంబాబు

ప్రజాశక్తి-పర్చూరు

పర్చూరు మండలంలోని నూతలపాడు మలుపువద్ద ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం జరిగింది. ఈ పారాయణంలో వైసీపీ పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త రావి రామ నాథంబాబు పాల్గొన్నారు. సిఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పరిపాలనలో అందరూ సుఖశాంతులతో బాగుండాలని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో వల్లభరెడ్డి సుబ్బారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి-మేదరమెట్ల

ఈ నెల 8,9,10 తేదీలలో ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను పురస్కరించుకుని మండలంలోని రావినూతల గ్రామంలో మంగళవారం వ్యవసాయ కార్మిక సంఘం జెండాను ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు ఎం ఆంజనేయులు, మండల వ్యవసాయక కార్మిక సంఘం కార్యదర్శి దాట్ల మాణిక్యరావు, వై రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

భట్టిప్రోలు: ఈ నెల 8,9,10 తేదీలలో జంగారెడ్డి గూడెంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయాలని ఆ సంఘం మండల కార్యదర్శి మురుగుడు సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు మంగళవారం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుధాకర్, అహరోను తదితరులు పాల్గొన్నారు.

వెల్లటూరులో వృద్ధులకు కళ్లజోళ్లు పంపిణీ

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండలంలోని వెల్లటూరు ఏఆర్‌సి పాఠశాలలో మంగళవారం ప్రముఖ పారిశ్రామికవేత్త వేములపల్లి రవికిరణ్ మిత్ర బృందం ఆధ్వర్యంలో సుమారు 80 మంది వృద్ధులకు వీటిని పంపిణీ చేశారు. మాజీ ఎంపిపి మినేని రత్నాకర్ చేతుల మీదుగా వీటిని అందజేశారు.

రైతు భరోసా కేంద్రానికి తాళం

ఏడాదికి పైగా విద్యుత్ బిల్లు కట్టని ఫలితం

ప్రజాశక్తి-కొల్లూరు: నెల తరబడి అద్దె చెల్లించకపోవడంతో బాపట్ల జిల్లా కొల్లూరు-1 రైతు భరోసా కేంద్రానికి ఆ ఇంటి యజమాని వేమూరి అమర్నాథ్ తాళం వేశారు. అద్దె చెల్లిస్తే కానీ తాళం తీసేదిలేదని తెలియ చెప్పారు. తన రెండంతస్తుల భవనంలో కింది భాగాన్ని నెలకు నాలుగు వేల ప్రకారం అద్దెకిచ్చేలా అమర్నాథ్ వ్యవసాయ శాఖతో ఒప్పందం చేసుకొన్నారు. అధికారులు గత 18 నెలలుగా అద్దె చెల్లించడం లేదు. దీనిపై ఉన్నతాధికారులను కలిసినా స్పష్టమైన సమాధానం లేదని ఆయన వాపోయారు. వారు

వాడుకొన్న విద్యుత్ బిల్లులను ఏడాది నుంచి చెల్లించలేదని, దీంతో విద్యుత్ సరఫరా నిలిపివేశారని తెలిపారు. ఈ నెల 16 లోగా బకాయిలను చెల్లించాలని లేనట్లయితే ఇంటి మొత్తానికి విద్యుత్ సరఫరా నిలిపేస్తామని పై అంతస్తులో ప్రస్తుతం నివసిస్తున్న తన తల్లిని విద్యుత్ సిబ్బంది హెచ్చరించారని అమర్నాథ్ వాపోయారు. 18 నెలల అద్దె మొత్తం రూ.72,000 చెల్లించాల్సిన మాట వాస్తవమేనని మండల వ్యవసాయాధికారి వెంకటేశ్వరరావు వివరణ ఇచ్చారు. 10 నుంచి 15 రోజుల లోపు ఈ బాకీని చెల్లిస్తామని ఏవో తెలిపారు.

ట్రాక్టర్ తిరగబడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కొండపి

కట్టెల కోసం ట్రాక్టర్‌ను తీసుకొని గ్రామానికి వెళ్లే సమయంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ అదుపు తప్పడంతో దానికింద పడి ట్రాక్టర్ డ్రైవర్ మృతి చెందిన సంఘటన కొండపి మండలంలోని తాటాకులపాలెం సమీపంలో మంగళవారం నాడు చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కొండపి మండలం పెట్లూరు పంచాయతీలోని చౌటపాలెం గ్రామానికి చెందిన వేముల మాలకొండయ్య(48) ట్రాక్టర్ ట్రక్కు మరమ్మతుల కోసం కొండపిలోని మెకానిక్ దుకాణంలో గత కొన్ని రోజుల కింద ఇచ్చాడు. దానిని మంగళవారం నాడు కొండపికి వచ్చి తీసుకొని గ్రామానికి చేరుకొని కట్టెల లోడుకు వెళ్లాలని బయల్దేరాడు. ఆ ప్రయాణమే అతడి పాలిట చివరి ప్రయాణంగా మారింది. కొండపి-పొదిలి మార్గంలో సరిగ్గా ట్రాక్టర్ తాటాకులపాలెం దాటిన తర్వాత వచ్చే మొదటి మలుపు దాటగానే ముందరి చక్రం టైరు పెద్ద శబ్దంతో పగిలిపోయింది. వెంటనే ట్రాక్టర్ అదుపు తప్పి రోడ్డు మార్జిన్‌లోని గుంతల్లోకి దూకి జామ తోటలోకి దూసుకుపోయింది. ఈ ప్రమాదంలో ఒక్కసారిగా ట్రాక్టర్ కుదుపులకు గురవడంతో నడుపుతున్న మాలకొండయ్య ఎగిరి రోడ్డుపై పడ్డాడు. పక్కనే ఉన్న చప్టా గోడ తగిలి ట్రాక్టర్ అతడిపై తిరగబడింది. దీంతో అతడు అక్కడికక్కడే చనిపోయాడు. వెంటనే పొలాల్లో పనులు చేస్తున్న కూలీలు,

ప్రమాదంలో మృతిచెందిన వ్యక్తి

పశువులు కాపరులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని ట్రాక్టర్ దగ్గరకు పరిగెత్తుకు వచ్చారు. దాని చుట్టూ చూడగా ఎవరూ కనిపించలేదు. వెంటనే అందరూ కలిసి ట్రక్కు పైకెత్తి చూడగా దాని కింద మృతదేహం ఉంది. వెంటనే గ్రామస్తులు 108కి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా అతడు అప్పటికే మృతి చెందాడు. మృతుడికి భార్య సుశీల, దూరప్రాంతాల్లో విద్యనభ్యసించే కుమార్తె మమత, కుమారుడు నర్సింహనాయుడు ఉన్నారు. అతడి మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఏఎస్ఐ అంకారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వణుకు పుట్టిస్తున్న వాయుగుండం

వరి కోతలు వాయిదా వేయాలని సూచన

ప్రజాశక్తి-రేపల్లె

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావం వల్ల వాతావరణంలో చోటు చేసుకున్న మార్పులతో అన్నదాత వెన్నులో మరోసారి వణుకు మొదలైంది. ఉన్నట్టుండి సోమవారం తెల్లవారుజామున పలు ప్రాంతాల్లో కారు మబ్బులు కమ్ముకున్నాయి. దీనికి తోడు చల్లని గాలులు తోడవడంతో పంట నేల వాలుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే డెల్టాలో చాలా చోట్ల వరి పంట కోశారు. మరికొన్ని చోట్ల యంత్రాలతో కోసి పరదాలపై వడ్లు ఆరబోశారు. ఈ ఏడాది ఖరీఫ్ ప్రారంభం నుంచి ఎన్నో ఒడిదుడుకులకు గురైనా బాగా పండింది. పంట చేతికొచ్చి తమ కష్టాలు తీరతాయని రైతులు భావించారు. ప్రస్తుతం పొంచి ఉన్న వాయుగుండం ముప్పు తమ ఆశలపై నీళ్లు చల్లుతోందని అన్నదాతలు కలత చెందుతున్నారు. నియోజకవర్గంలో 90 వేల హెక్టార్లలో రైతులు ఖరీఫ్ సాగు చేశారు. ఎకరాకు 30 నుంచి 45 బస్తాల వరకు దిగుబడి వస్తుందని రైతులు చెబుతున్నారు. పలు మండలాల్లో 35 శాతం వరకు పంట కోసి పొలాల్లో పనులుగా ఉన్నాయి. ఇప్పుడు ప్రకృతి ప్రకోపిస్తే ఎకరాకు రూ.35 వేల వరకు పెట్టుబడితోపాటు ఆరుగాలం శ్రమ నీటి పాలవుతుందని భయాందోళన చెందుతున్నారు. నాలుగేళ్లగా ఇదే సమయంలో రైతులను ప్రకృతి విపత్తులు వెంటాడుతు న్నాయి. దీంతో వరి రైతులకు నవంబరు, డిసెంబరు నెలలంటేనే భయం పట్టుకుంది.

కోతలు వాయిదా వేసుకోవాలి: ఎడిఎ

బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. ఇది బలపడి తీవ్ర తుపానుగా మారే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ సోమవారం హెచ్చరికలు జారిచేసిందని రేపల్లె మండల వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు (ఎడిఎ) సయ్యద్ అక్తర్ హుస్సేన్ తెలిపారు. ఈ నెల 7వ తేదీ నాటికి ఈ తుపాను ప్రభావం ఉండొచ్చన్నారు. రైతులందరూ వరి కోతలు డిసెంబరు 12వ తేదీ వరకు వాయిదా వేసుకోవాలని ఆయన సూచించారు.

'ఆశా వర్కర్స్' రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

ప్రజాశక్తి-రేపల్లె

ఈ నెల 12,13 తేదీలలో జరుగనున్న ఏపీ ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు సిహెచ్ మణిలాల్ కోరారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో మహాసభల జయప్రదం కోరుతూ జరిగిన ఆశా వర్కర్ల యూనియన్ సమావేశంలో మణిలాల్ మాట్లాడారు. విజయనగరంలో రాష్ట్రవ్యాప్తంగా ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జరుగుతున్న ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని కోరారు. మహాసభలో కార్యక్రమాలు సమీక్షించుకొని భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించు

మాట్లాడుతున్న సిఐటియు నాయకుడు మణిలాల్

కుంటామని అన్నారు. 12వ తేదీన బహిరంగ సభ ర్యాలీకి ఆశా వర్కర్లు పాల్గొని మహాసభలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి

ప్రజాశక్తి-మార్టూరు రూరల్: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన మార్టూరులో చోటుచేసుకుంది. ఎస్ఐ ఎస్వీ రవీంద్రారెడ్డి మంగళవారం తెలిపిన వివరాల ప్రకారం గత ఆదివారం కోనంకి-కోలలపూడి మధ్య జాతీయ రహదారిపై బైక్ టైర్ పంచర్ అయ్యి అదుపుతప్పి డీవైడర్‌ను ఢీకొన్న ప్రమాదంలో మార్టూరు అంబేద్కర్ కాలనీకి చెందిన పల్లపాటి నాగరాజు(45) అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన పాఠకులకు తెలిసిందే. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన జె పంగులూరు మండలం ముప్పవరం గ్రామానికి చెందిన కొండ్రు శ్యాంసన్(55) గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతిచెందాడు. మృతదేహానికి పోస్ట్‌మార్టం నిర్వహించి బంధువులకు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు.

హైదరాబాదులో మీసాలవారిపాలెం వాసి మృతి

ప్రజాశక్తి-నగరం: నగరం మండలం మీసాలవారిపాలెం గ్రామానికి చెందిన గోపాలమిత్ర మీసాల శ్రీనివాసరావు(57) స్నేహితునికి సాయం చేసేందుకు హైదరాబాద్ వెళ్లాడు. సోమవారం అక్కడ రహదారి ప్రమాదానికి గురయ్యాడు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కోలుకోలేక మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. గోపాలమిత్రగా ఆయన పాడి రైతులకు ఎంతో సేవ చేశారని మండల ప్రజలు ఆయన సేవలను గుర్తు చేసుకుంటున్నారు.

మాదక ద్రవ్యాలు పట్టివేత

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

మినీ లారీలో తరలిస్తున్న మాదక ద్రవ్యాన్ని బొల్లాపల్లి టోల్ ప్లాజా వద్ద మార్టూరు పోలీసులు స్వాధీనం చేసుకొని ఓ యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. అందిన విశ్వసనీయ సమాచారం ప్రకారం.. బెంగుళూరు నుంచి విజయవాడకు వెళుతున్న మినీలారీలో ఓ యువకుడు అక్రమంగా మాదక ద్రవ్యాలు రవాణా చేస్తున్నట్లు అందిన ముందస్తు సమాచారంతో పోలీసులు బొల్లాపల్లి టోల్ ప్లాజా వద్ద నిఘా పెట్టారు. ఈ క్రమంలో ఓ మినీ లారీలో తనిఖీ నిర్వహించిన పోలీసులు అందులోని యువకుడి వద్ద 4 గ్రాముల మాదక ద్రవ్యాన్ని స్వాధీనం చేసుకుని అతనిని హైవే పెట్రోలింగ్ వాహనంలో మార్టూరు పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కొమరోలు: మండలంలోని ఎర్రపల్లె గ్రామ సమీపంలోని అమరావతి కడప రాష్ట్రీయ రహదారిపై టిప్పర్, స్కార్పియో వాహనాలు ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. మంచు కారణంగా రహదారి కనిపించక ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. మృతుడు కొమరోలుకు చెందిన నారాయణరెడ్డిగా గుర్తించారు. క్షతగాత్రులను 108 వాహనంలో గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

వాహనాలు తనిఖీ

ప్రజాశక్తి-యద్దనపూడి: మండలంలోని యనమదల గ్రామ బస్‌స్టాండ్ సెంటర్‌లో మంగళవారం యద్దనపూడి ఎస్ఐ రత్నకుమారి వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె వాహన చోదకులతో మాట్లాడుతూ ఇంటి నుంచి బయటకు వచ్చేటప్పుడు వాహనం యొక్క ధ్రువీకరణ పత్రాలు ఉండాలని అన్నారు. ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి సురక్షితంగా ఉండాలని అన్నారు. కార్యక్రమంలో సిబ్బంది శివ, కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.

మోడల్ మండలంగా అభివృద్ధి చేస్తాం: ఎంపిపి

ప్రజాశక్తి-నగరం: ప్రభుత్వ నిధులతో గ్రామాలు అభివృద్ధి చేసుకుంటూ నగరం మండలాన్ని మోడల్ మండలంగా తీర్చిదిద్దుతామని అందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని స్థానిక ఎంపిపి చింతల శ్రీకృష్ణయ్య పేర్కొన్నారు. 2023 2024 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గ్రామ అభివృద్ధికి ప్రణాళిక తయారీలో భాగంగా డిసెంబర్ 3 నుంచి 13వ తారీకు వరకు జరుగుతున్న శిక్షణ శిబిరంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. నేడు నగరం, అల్లపర్రు, ఉల్లిపాలెం, పూడివాడ, పమిడిమర్రు గ్రామ సర్పంచులు, కార్యదర్శులు, ఎంపిటిసీలు ఏపిఎం, ఎన్ఆర్జీ సి, ఏపీవో తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-అద్దంకి: డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా నివాళి అర్పిస్తూ బొమ్మనం పాడు గ్రామంలో వృద్ధులు, వితంతువులు 40 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. నవత మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యరమోతు నాగేశ్వరరావు (రిటైర్డ్ బ్యాంకు మేనేజర్) ప్రతి సంవత్సరం గ్రామంలోని విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, వృద్ధులు, వితంతువులకు దుప్పట్లు పంపిణీ చేస్తుంటారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఈ విధంగా గ్రామానికి తనవంతు సహాయం చేయడం గొప్ప సేవ అని తెలుగు ఉపాధ్యాయులు జ్యోతి శ్రీమన్నారాయణమూర్తి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ యరమోతు సుబ్బయ్య, పాస్టర్ మేడిద వినీల్, బత్తుల రాయుడు తదితరులు పాల్గొన్నారు.

వెంకటేష్ బాబుతో బండ కాలనీ వాసులు

వెంకటేష్‌కు మద్దతుగా బండ కాలనీవాసులు

ప్రజాశక్తి-చీరాల

మండలంలోని రామకృష్ణాపురం పంచాయతీ బండ కాలనీలో నివాసం ఉంటున్న సంచార జాతులకు చెందిన 60 కుటుంబాలు సంచార జాతుల సంఘం బాపట్ల జిల్లా అధ్యక్షులు కత్తుల వెంకట దుర్గారావు ఆధ్వర్యంలో మంగళవారం వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ బాబుకు మద్దతు తెలియజేశారు. చీరాల నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న కరణం వెంకటేష్ బాబుకు పార్టీ కార్యక్రమాలు అన్నింటిలో తాము వెన్నంటే ఉండి ఆయనను గెలిపించుకునేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కరణం వెంకటేష్ పలు విషయాల గురించి వారితో ప్రత్యేకంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో జంగాలపల్లి వెంకటేశ్వర్లు, పసుపులేటి శ్రీను, పసుపులేటి వీరాస్వామి, పొగడ్త సత్యనారాయణ, పెద్ద కత్తుల యోహాను, పసులేటి వెంకటరావు, చిన్న కత్తుల సుబ్బారావు తదితర నాయకులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న టిడిపి బీసీ నాయకులు

రేపల్లెలో 'బీసీలకు ఇదేం ఖర్మ'

ప్రజాశక్తి-రేపల్లె: 'బీసీలకు ఇదేం ఖర్మ' కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సాధికార సమితి పిలుపు మేరకు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక రైల్వే స్టేషన్ వద్ద నుంచి ఆర్‌డివో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ఆర్డీవో కార్యాలయంలో ఏవోకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రేపల్లె మండల పార్టీ అధ్యక్షుడు కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఈ రాష్ట్ర జనాభాలో సగభాగం ఉన్న బీసీలకు కేవలం 50 కార్పొరేషన్లు ఏర్పాటుచేసి, ఆఫీసు గానీ, కూర్చోడానికి కుర్చీ గాని, నిధులు గాని, విధులు గాని లేకుండా తీవ్ర అన్యాయానికి వైసీపీ ప్రభుత్వం గురిచేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రేపల్లె మండల పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు, వంగర శ్రీనివాసరావు, చిప్పల పార్థసారథి, బద్దెల నాగరాజు, ఓలేటి గంగాధర్, దాసరి అమరనాథ్, రేపల్లె పట్టణ పార్టీ అధ్యక్షుడు జిపి రామారావు, మండల యువత అధ్యక్షుడు కమతం శివ, దామెర్ల రాజారావు, వెనిగళ్ళ శివ సుబ్రహ్మణ్యం, ఉప్పాల నాగేశ్వరరావు, బద్దెల సాయి, ఆలూరి సురేష్, కొక్కిలిగడ్డ ధనుంజయరావు తదితరులు హాజరయ్యారు.

హక్కులను కాపాడుకోవాలి: కెవిపిఎస్

పలుచోట్ల ఘనంగా అంబేద్కర్‌కు నివాళి

ప్రజాశక్తి-చీరాల

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించబడిన రాజ్యాంగ హక్కులను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వక్తలు పేర్కొన్నారు. కెవిపిఎస్, చీరాల నియోజక అభివృద్ధి సాధన సమితి ఆధ్వర్యంలో మంగళవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా స్థానిక ముక్కోనప్ప పార్కు సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ హక్కులను కాలరాస్తోందని అన్నారు. రాజ్యాంగాన్ని, లౌకికతత్వాన్ని కాపాడుకొంటూ మతోన్మాద చర్యలను ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. మహనీయుడు రాసిన రాజ్యాంగ మౌలిక విలువలను అందరూ కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేవిపిఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎల్ జయరాజు, సీఐటీయూ అధ్యక్ష కార్యదర్శులు ఎం వసంతరావు, ఎన్ బాబురావు, చీరాల నియోజకవర్గ అభివృద్ధి సాధన సమితి నాయకులు శీలం రవి కుమార్, పందీటి రామ స్వామి, రమేష్, బి సుబ్బారావు, కోటేశ్వరావు, సలగల విజయ్ పలువురు పాల్గొన్నారు.

సంతమాగులూరు: సమాజంలోని పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల జీవితాలలో వెలుగులు నింపడమే ధ్యేయంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మంగళవారం కొమ్మాలపాడు గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ శిల్పిగా, ప్రజాస్వామ్య పరిరక్షకుడిగా సంఘసంస్కర్తగా, న్యాయ శాస్త్రవేత్తగా కీర్తి గాంచిన మహా మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రేపల్లె: భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతిని పురస్కరించుకొని జైభీం భారత్ పార్టీ, ప్రజా సంఘాల నాయకులు పట్టణంలోని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాజ్యాంగ ఫలాలను దళిత బహుజన మైనారిటీ వర్గాలకు అందించడంలో పాలక ప్రభుత్వాలు వివక్షతను చూపుతున్నాయని జైభీం భారత్ పార్టీ బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ పెనుమాల సుబ్బారావు ధ్వజమెత్తారు. కార్యక్రమలో జైభీం భారత్ పార్టీ రేపల్లె నియోజకవర్గ కన్వీనర్ దోవా రమేష్ రాంజీ, బలహీనవర్గాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ ఆంధ్రాజు రామరాజు, ఏపీ వికలాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నీలా జోజిబాబు, న్యాయవాదులు కర్రా ప్రతాప్ కుమార్ గుమ్మడి కుమార్, గురిందపల్లి రామారావు, బిసి నాయకులు విశ్వనాథపల్లి వెంకటేశ్వరరావు, దళిత నాయకులు చెరుకూరి లక్ష్మణరావు, బుస్సా శ్యామ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

బల్లికురవ: అంబేద్కర్ ఆశయాలు, ఆయన ఇచ్చిన స్ఫూర్తి, ఆయన రచించిన రాజ్యాంగం భారతదేశం సమగ్రాభివృద్ధికి తోడ్పడుతుందని వైసీపీ అద్దంకి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాచిన కృష్ణ చైతన్య అన్నారు. మంగళవారం బల్లికురవ గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం బల్లికురవ మండల ప్రజా పరిషత్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ వారి సౌజన్యంతో మెగా రక్తదాన వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చింతల పేరయ్య, ఎంపీపీ బడుగు శ్రీ లక్ష్మి సురేష్, జడ్పీటీసీ చింతల అంజలి శ్రీనివాసరావు, ఎంపీడీఓ కృష్ణ, సర్పంచ్ లు, ఎంపీటీసీ సభ్యులు, నియోజకవర్గ స్థాయి నాయకులు, వివిధ హోదాలలో ఉన్న వైసిపి నాయకులు పాల్గొన్నారు.

అద్దంకి: భారత రాజ్యాంగ నిర్మాత, పేదల పెన్నిధి డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని స్థానిక బంగ్లా రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాలమహానాడు, ఎస్సీ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. దళితులంతా ఐక్యంగా ఉండాలని మాలమహానాడు అధ్యక్షులు అంకం కిరణ్ కోరారు. అంబేద్కర్ దయ వల్ల నేడు దళిత వర్గాలు ఈ స్థితిలో ఉన్నాయని, ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలు కొనసాగించాలని ఎంప్లాయీస్ నాయకులు కె గంగాధర్ కోరారు. కార్యక్రమంలో ఏఎస్ఓ అమరనాథ్, శాంసన్ కోరే సురేంద్రనాథ్, యు నాగయ్య, ఎన్ హనుమంతరావు, కె వీరాంజనేయులు, జి కోటేశ్వరరావు, ఎ రమేష్ బన్ను, పులి వికాస్, వై నాగేశ్వరావు, కె నాగేశ్వరావు, వీరు, శ్రీనివాసరావు, పూర్ణ, బత్తుల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చీరాలలో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న కెవిపిఎస్ నాయకులు, సంతమాగులూరు మండలం కొమ్మాలపాడులో ఎమ్మెల్యే గొట్టిపాటి నివాళి

పంగులూరు: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 66వ వర్ధంతి వేడుకలు మంగళవారం పంగులూరులో ఘనంగా జరిగాయి. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎంవి రమణమూర్తి, సర్పంచి గుడిపూడి నాగేంద్రమ్మ, ఎంపీపీ తేళ్ల నాగమ్మ, జడ్పిటిసి రాయిని ప్రమీల, మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రాయిని వెంకటసుబ్బారావు, పంచాయతీరాజ్ ఏఈ రాంకుమార్, పంగులూరు గ్రామ పంచాయతీ సెక్రటరీ సునీత, పంగులూరు ఎంపీటీసీ నూతలపాటి రాములు, వైసిపి నాయకులు గుడిపూడి రామారావు, నల్లమల అజిల్ తదితరులు పాల్గొన్నారు.

చీరాల: అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కరణం వెంకటేష్ బాబు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని కోరారు. ఆయన వెంట వైసీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ అమృతపాణి, మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, పలువురు కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో..

టిడిపి చీరాల నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎంఎం కొండయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలల వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట టిడిపి నాయకులు కౌతావరపు జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు. బహుజన సమాజ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మల పరంజ్యోతి ఆధ్వర్యంలో స్థానిక ముక్కోనపు పార్కు సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి, గడియారం స్తంభాల సెంటర్లో ఉన్న కాన్సీరామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు భగత్ సింగ్, తేళ్ళ రవికుమార్ కుంచాల పుల్లయ్య, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

చెరుకుపల్లి: ప్రపంచ మేధావి, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మన దేశానికి వెలలేని సేవలు అందించారని జనసేన రాష్ట్ర నాయకులు మత్తి భాస్కరరావు అన్నారు. మంగళవారం గుళ్లపల్లిలోని జనసేన పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాష్ట్రంలో అధికార పార్టీ హద్దులు దాటి ప్రవర్తిస్తోందని, పుంగనూరులో జనసేన పార్టీ అభ్యర్థిపై చేసిన దాడులు, ఆస్తి నష్టం ఆ పార్టీ దుష్ట పరిపాలనకు అద్దం పడుతోందని అన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు ఉల్లంగుంట శ్రీనివాసరావు, కాజా సాంబశివరావు పాల్గొన్నారు.

మేదరమెట్ల: డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతిని పురస్కరించుకొని మండలంలో గ్రామాలలో అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. మేదరమెట్లలో దళిత యువజన వెల్ఫేర్ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా ఆనమలమూరు, కొరిసపాడు, రావినూతల, సోమవరప్పాడు గ్రామాలలో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమాలలో మేదరమెట్ల గ్రామ సర్పంచ్ బునిగల ఎలిశమ్మ, విస్తర్ల అనిల్ కుమార్, నలమాల రామాంజనేయులు, ఎం రామారావు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

పర్చూరు: డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతిని పర్చూరులో ఘనంగా నిర్వహించారు. స్థానిక బొమ్మల సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కెవిపిఎస్ తరపున ఎం డేవిడ్, ఏఐకేఎస్ తరపున బాపట్ల జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు బండి శంకరయ్య, నల్లమడ రైతు సంఘం తరపున నరిశెట్టి ఆచార్యులు, లావు నాగేశ్వరరావు, సిఐటియు నాయకులు బి చినదాసు తదితరులు నివాళులర్పించారు.

భట్టిప్రోలు: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి సర్పంచ్ దారా రవికిరణ్మయి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బుర్లే రాంప్రసాద్, నాయకులు చెన్నయ్య, సిబ్బంది ఉన్నారు.

చెరుకుపల్లి: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను మంగళవారం చెరుకుపల్లి, మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. స్థానిక చెరుకుపల్లి ఐలాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు మట్టి దివాకర్ రత్నప్రసాద్, జడ్పిటిసి సభ్యులు మర్రివాడ వెంకట పావని, బోనిగల విజయ్‌కుమార్, బండారు రామారావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

కెవిపిఎస్ ఆధ్వర్యంలో..

బుద్ధగయలో కెవిపిఎస్ నాయకులు

అంబేద్కర్ నడిచిన నేల, ఆయన ఆనవాళ్లు కలిగిన బీహార్‌లోని బుద్ధగయలో కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు పర్యటించారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా గయలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు కే శరత్, రఘురాం, క్రాంతి, కుటుంబరావు, ఫ్రాన్సిస్, రాంబాబు, తిరుపాల్, వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

వేటపాలెం: దేశ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 66వ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం మండలంలో వాడవాడలా కార్యక్రమాలను నిర్వహించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కె సంధ్యశ్రీ, వేటపాలెం పంచాయతీ కార్యాలయంలో ఎంపిడిఓ ఎంవిఎస్ శర్మలు అంబేద్కర్‌కు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మగౌరవమే ఊపిరిగా, అక్షరాన్ని పదునైన ఆయుధంగా మలిచారన్నారు. ప్రపంచం అబ్బురపడే విధంగా భారత రాజ్యాంగాన్ని అందించారన్నారు.

సంతమాగులూరు: మండలంలోని గురిజేపల్లి, సంతమాగులూరు, గ్రామాలలో మంగళవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. గురిజేపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి గ్రామ సర్పంచి దమ్ము శ్రీను వెంకటరమణ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మాల మహానాడు కోటి స్వామి తదితరులు పాల్గొన్నారు. అలాగే సంతమాగులూరు ఎస్సీ కాలనీలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కుల నిర్మూలన పోరాట సమితి కార్యదర్శి ఓ శ్రీనివాసరావు, జువ్విగుంట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యా వనరుల కార్యాలయంలో మండల విద్యాశాఖాధికారి వేమవరపు కోటేశ్వరరావు, మరియు ఉపాధ్యాయులు అంబేద్కర్ చిత్రపటానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

యద్దనపూడి: మండలంలోని సూరవరపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీలో ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి కార్యక్రమం, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల చిట్టిబాబు పాల్గొన్నారు. ముందుగా ఎస్సీ కాలనీ పెద్దలతో శంకుస్థాపన చేయించి అనంతరం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు బొల్లాపల్లి బాబురావు, మద్దులూరు ఎలమంద, బొల్లాపల్లి సుబ్బారావు, గుడిపూడి కోటేశ్వరరావు, బొల్లాపల్లి రాజేష్, సాతులూరి విజయభాస్కర్, బొల్లాపల్లి బెన్ని బాబు, బొల్లాపల్లి దేవ సహాయం, అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

'గడపగడపకూ'కు విశేష స్పందన

కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపుతున్న ఎమ్మెల్యే బాలినేని

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

ఒంగోలు నగరంలో నిర్వహిస్తున్న గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ఇంటింటికీ తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుస ుకుంటున్నారు. కొన్ని సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించేందుకు ఆయన ప్రాధాన్యత ఇస్తున్నారు. తాగునీరు, పారిశుధ్యం లాంటి సమస్యలకు అక్కడిక్కడే అధికారులతో మాట్లాడి పరిష్క రించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. గడపగడపకూ కార్యక్రమానికి ఒంగోలు కార్పొరేషన్ అధికారులతో పాటు పలు ప్రభుత్వ శాఖల నుంచి అధికారులు హాజరు కావడంతో ప్రజలు తెలిపే సమస్యలకు కొన్నింటికి అక్కడే పరిష్కారాలు చూపుతున్నారు. రోడ్లు, కాల్వలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. నగరంలో పదికిపైగా డివిజన్‌లలో ఈపాటికే గడపగడకూ మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తి అయ్యింది. గత మూడు రోజులుగా 25వ డివిజన్‌లో జరుగుతున్న కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. మంగళవారం నాటి కార్యక్ర మానికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతలు పట్టి బాలినేని శ్రీనివాసరెడ్డికి తమ ప్రాంతానికి స్వాగతం పలికారు. పూల మాలలు వేసి స్వాగతిస్తున్నారు. వరుసగా గడపగడపకూ కార్యక్రమం నగరంలో నిర్వహిస్తుండటంతో వైసిపి కార్యకర్తల్లోనూ ఉత్సాహం కనిపిస్తోంది. పార్టీ శ్రేణులంతా కార్యక్రమంలో పాల్గొం టున్నారు. ఎక్కడిక్కడ వైసిపి కార్పొరేటర్లు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు స్థానిక నాయకత్వాన్ని సిద్ధం చేస్తున్నారు. అన్నీ డివిజన్‌లలో కార్యక్రమానికి ప్రజలనుంచి మంచి స్పందన వస్తుండటంతో నాయకులు, కార్యకర్తలు గడపగడపకూ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఎమ్మెల్యే బాలినేని ఉదయం, సాయంత్రం డివిజన్లతో తిరుగుతూ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపేందుకు ప్రయత్నిస్తున్నారు.

ఎమ్మెల్యే బాలినేనికి హారతి ఇస్తున్న మహిళ

నిందితులను అరెస్టు చేయాలి

ప్రజాశక్తి-పొదిలి

చిత్తూరు జిల్లాలో ప్రముఖ పారిశ్రామికవేత్త, బీసీ నాయకులు రామచంద్ర యాదవ్ ఇంటిపై దాడి చేసి బీభత్సం సృష్టించిన పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తహశీల్దారు భాగ్యలక్ష్మికి టిడిపి నాయకులు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి అరాచక పాలన కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కాటూరి నారాయణ బాబు, కాటూరి నారాయణ ప్రతాప్, యర్రంరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, పొల్లా నరసింహ యాదవ్, స్వర్ణ గీత, శామంతపూడి నాగేశ్వరరావు, మీగడ ఓబుల్ రెడ్డి, ముల్లా ఖుర్దూస్, కనకం వెంకట్రావు యాదవ్, కాటూరి శ్రీను, ఓబయ్య యాదవ్, ముని శ్రీనివాస్, సన్నెబోయిన సుబ్బారావు, బొడ్డు సుబ్బయ్య, షేక్ గౌస్ భాష, షేక్ మహమ్మద్, షేక్ ఖాసిం పాల్గొన్నారు.

15న సిఎం జగన్మోహన్‌రెడ్డి దర్శి రాక

ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ వెల్లడి

ప్రజాశక్తి-దర్శి

ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ కుమారుడు రాజీవ్-రోహితల వివాహ రిసెప్షన్ ఈనెల 15న నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి హాజరు కానున్నట్లు ఎమ్మెల్యే డాక్టరు మద్దిశెట్టి వేణుగోపాల్ తెలిపారు. స్థానిక కురిచేడు రోడ్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద రిసెప్షన్ ఏర్పాటు చేశారు. శివరాజ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ స్థలాన్ని డిఎస్‌పి వి.నారాయణస్వామిరెడ్డి, సిఐ రామ కోటయ్య, ఎస్ఐ రామకృష్ణతో కలిసి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ మంగళ వారం పరిశీలించారు. అనంతరం బిసి గర్జన కరపత్రాలను ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ తన స్వగృహంలో ఆవిష్కరించారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఎంపిడిఒ కార్యాలయం వద్ద నున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మద్దిశెట్టి శ్రీధర్, ఎఎంసి చైర్మన్ వైవి.సుబ్బయ్య, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, ఎంపిపిలు గోళ్లపాటి సుధారాణి, తాటికొండ శ్రీనివాసరావు, సుంకర బ్రహ్మానందరెడ్డి, ఉషమురళి, బెల్లం చంద్రశేఖర్, జడ్‌పిటిసిలు మారం వెంకటరెడ్డి, రత్నంరాజు, నుసుం నాగిరెడ్డి, వైసిపి మండల అధ్యక్షులు వెన్నపూస వెంకటరెడ్డి, నారపరెడ్డి, వైస్ ఎంపిపిలు సోము దుర్గారెడ్డి, కొరివి ముసలయ్య, వైపిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మద్దిశెట్టి

గ్రాండ్ క్రిస్మస్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

ఈనెల 19న జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న గ్రాండ్ క్రిస్మస్ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ మంగళవారం ఆవిష్క రించారు. ఈ సందర్భంగా జంకె వెంకటరెడ్డిని దోర్నాల మండల పాస్టర్స్ యూనియన్ సేవకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి గ్రాండ్ క్రిస్మస్ వేడుకలకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు యలకపాటి ఇశ్రాయేలు, ప్రెసిడెంట్ సింగా.రాజేష్, వైస్ ప్రెసిడెంట్ సింగా యేసుదానం, సెక్రటరీ బుట్టి దిలీప్ కుమార్, అడ్వయిజర్స్ మేడిపల్లి. అశోక్ కుమార్, పూర్ణకంటి.జేమ్స్, సింగా.ఏసన్న, యలకపాటి ప్రేమన్న పాల్గొన్నారు.

వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి సురేష్

అభివృద్ధి పనులపై అవగాహన

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

గ్రామాభివృద్ధి ప్రతి ఒక్కరిపై ఉందని మండల ప్రత్యేకాధికారి జగన్నాధరావు తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆడిటోరియంలో అన్ని శాఖల అధికారులు, ఎంపిటిసిలు, జడ్‌పిటిసిలు, పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే మండలం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ నాసర్‌రెడ్డి, ఎంపిపి గుమ్మా పద్మజ, జడ్‌పిటిసి లతబాయి, మేజర్ పంచాయతీ సర్పంచి చిత్తూరి హారిక తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నిర్మూలనపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-పొదిలి

జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మరియు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా ఉప్పలపాడు ప్రాథమిక కేంద్రం నుంచి బస్టాండ్ సెంటర్ వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఒ విజయలక్ష్మి, వైద్య సిబ్బంది కె. నాగమణి, పి.శ్రీనివాసరావు, జె.వెంకటేశ్వర్లు, కె.నాగలక్ష్మి, మెరీనా, రత్తమ్మ, పి వెంకటేష్, గాంధీ, ఎఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

జీతాలు ఇవ్వకపోవడం దారుణం

ప్రజాశక్తి-పొదిలి

6వ తేదీ దాటినా నేటికీ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు చెల్లించకపోవడం దారుణమని యుటిఎఫ్ పొదిలి డివిజన్ కార్యదర్శులు షేక్ అబ్దుల్ హై, పి. బాల వెంకటేశ్వర్లు ఓ సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు చెల్లించాలని వారు కోరారు.

వీల్ చైర్లు అందజేస్తున్న దాతలు

వీల్ చైర్లు అందజేత

ప్రజాశక్తి - బేస్తవారిపేట

వికలాంగుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి వేగినాటి ఓసూరా రెడ్డి తెలిపారు.ఎంఇఒ కార్యాలయంలో వికలాంగుల దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ వికలాంగుల కోసం రాష్ట్ర ప్రభుత్వం బస్ పాసులు, వీల్ చైర్లు అందజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం వికలాంగ విద్యార్థులకు వీల్ చైర్లు, ఉపకరణాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి వెంకట్ రాజు, ఉపాధ్యక్షుడు ఖాజా మియా, ఎంపిడిఒ చెన్నకేశవరెడ్డి, డిప్యూటీ తహశీల్దారు జితేంద్ర, ఎంఇఒ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఎఫ్ఎ-2 పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ఎంఇఒ ఆంజనేయులు మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ బాగా చదివి పరీక్షలు రాసిన వారిని అభినందించి వారితో సెల్ఫీ దిగి మిగిలిన వారికి మార్గదర్శకం కావాలన్నారు. ప్రతి విద్యార్థికి ఉపాధ్యాయులతో ఫొటోలు దిగాలని ఉంటుందన్నారు. ఇలా చేయడం వల్ల మంచి ఫలితాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. జెవికెలో భాగంగా షు కొలతలు ఖచ్చితంగా కొలచి వివరాలు భద్రపరచాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయలు శేషారావు, సామ్యూల్ జాన్, చెన్నకేశవ స్వామి, ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

గంగిరెద్దు మృతితో కాలనీలో విషాదం

- కన్నీరుమున్నీరైన గంగిరెద్దుల వాసులు
- కాలనీని సందర్శించిన జేడీ డాక్టర్ బేబీరాణి

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

ముందు రోజు సమీప కాలనీల్లో ఇంటింటికీ తిరిగిన గంగిరెద్దు... రాత్రికి యజమానితో కలిసి ఇంటికి చేరింది. యజమాని మేత వేసి నీళ్లు పెట్టారు. 10 గంటల వరకూ బాగానే ఉంది. 11 గంటల సమయంలో చూస్తే విగతజీవిగా పడిఉంది. మంగమూరు రోడ్డులోని గంగెద్దుల కాలనీలో బాగా ప్రజాదరణ పొందిన ఓ భారీ గంగిరెద్దు గుండెపోటుతో మృత్యువాతపడింది. దీంతో గంగిరెద్దుల కాలనీవాసులందరూ కన్నీరుమున్నీరై విలపించారు. సమీపంలోని విలేకర్ల కాలనీకి వచ్చి జరిగిన విషయాన్ని పాత్రికేయులకు చెప్పి బోరుమన్నారు. రోజూ మన ఇంటికి వచ్చే గంగిరెద్దు చనిపోయిందయ్యా అంటూ కన్నీరుపెట్టారు. బావురమన్నారు. చుట్టుపక్కల స్థానికులు కూడా చలించపోయారు. చనిపోయిన ఎద్దు చుట్టూ చేరి కుటుంబంలో ఒకరు చనిపోయారనే బాధతోనే అందరూ రోధించారు.వీరయ్యకు చెందిన ఈ గంగిరెద్దుకు పదేళ్ల వయస్సు ఉంటుంది. అప్పట్లోనే దీనికి సత్తెనపల్లి ప్రాంతం నుంచి రూ.55వేలకు తెచ్చారు. మంచి ఒంగోలు జాతి గిత్త. మంచి ఎత్తు.. శరీరసౌష్టం కలిగింది. నిత్యం సమీప కాలనీల్లోనే తిరుగుతుంది. పట్టణంలోని ప్రముఖుల ఇళ్లకు తీసుకు పోతుంటారు. నమ్మకాలున్న వాళ్లు దాన్ని తమిడి సంతోషడతారు. ఎవరు చెయ్యిఎత్తినా ఆగుతుంది. ఇదే ఆ గంగిరెద్దు ప్రత్యేకత. ఎంతో విశ్వాసంగా ఉంటుంది.ఈ ఘటన కేవలం ఓ ఎద్దు చనిపోయిన అంశంగా లేదు. మనుషులకు, జంతువులకు ఉండే సంబంధాలను కూడా విధితం చేస్తుంది. యజమాని దానిని ఊరంతా తిప్పి సంపాదిస్తే.. దాంట్లో సగం కుటుంబ జీవినానికి.. సగం ఎద్దు పోషణకు వెచ్చించడం ఇక్కడ మానవతా దృష్టితో చూడాల్సిన అంశం. హఠాత్తుగా ఎద్దు మరణించడంతో కాలనీలో ఉండే గంగిరెద్దుల వాసులందరూ తీవ్ర దు:ఖంలో మునిగిపోయారు. సమాచారం తెలియగానే పశుసంవర్ధకశాఖ జేడీ డాక్టర్ బేబీరాణి కూడా ఘటనా స్థలానికి వచ్చి బాధితులను పరామర్శించారు. చనిపోయిన ఎద్దును పరిశీలించారు. గుండెపోటుతోనే చనిపోయినట్లు ప్రాధమికంగా నిర్ధారించారు. ప్రభుత్వం నుంచి సాయం అందిలాచూస్తామన్నారు. ఈ సందర్భ:గా గంగిరెద్దుల దాణా కోసం మినరల్ మిక్చర్ అందజేశారు. అనంతరం గంగిరెద్దుకు అంత్యక్రియలు ఘనంగా చేశారు.మెడలో పూలమాలలు వేశారు. రోజుదానిపై వేసే చీరెలను కప్పారు. రంగురంగుల తాళ్లను కట్టారు. దాని తలవద్ద కూర్చుని ఏడ్చారు. అందంగా అలంకరించి వాహనంలోకి తీసుకుపోయేటప్పుడు అక్కడ ఉన్న జనం అందరూ కంటతడిపెట్టారు. ఓ మనిషి చనిపోతే సంబంధం ఉన్నోళ్లే బాధపడతారు. గంగెద్దు చనిపోతే దారినపోయేవాళు కూడా కంటతడి పెట్టడం ఇక్కడ గమనార్హం. ఇక మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు ట్రాక్టర్ ఏర్పాటు చేయగా..స్థానిక వైసిపి నాయకుడు పెద్దిరెడ్డి భాస్కర్‌రెడ్డి ప్రొక్లెయిన్ ఏర్పాటు చేసి అంత్యక్రియలకు సహకారం అందించారు. తమను ఆదుకోవాలని యజమాని వీరయ్య కోరుతున్నారు.

మరణించిన గంగిరెద్దును పరిశీలిస్తున్న పశుసంవర్ధక శాఖ జేడీ బేజీరాణి

అంబేద్కర్ ఆశయాల కోసం పనిచేద్దాం

మాట్లాడుతున్న ఎంపిపి కోటేశ్వరమ్మ

ప్రణాళిక తయారీకి శిక్షణా తరగతులు

ప్రజాశక్తి - కొత్తపట్నం

పంచాయతీఅభివద్ధి ప్రణాళిక తయారీలో భాగంగా మండల స్థాయిలో శిక్షణా తరగుతులను 6వతేదీ నుంచి 9వ తేదీ వరకూ నిర్వహించనున్నారు. తొలి రోజు శిక్షణకు ఎంపిటిసిలు, సర్పంచులు, సచివాలయ ఉద్యోగులు, హాజరయ్యారు. శిక్షణా తరగతులకు వైస్ ఎంపిపి శెట్టి కోటేశ్వరమ్మ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి బాల చెన్నయ్య, ఎంపిటిసిలు శాంతారావు , తిరుపతమ్మ, సర్పంచులు జాలిరెడ్డి, గోపి, ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ వైష్ణవి, ఎపిఎం రజియా సుల్తానా, ఎపిఒ రత్న జోత్న్న, ఎంఇఒ అజయ్ బాబు, ఎఒ మోహన్ రెడ్డి, హార్టికల్చర్ ఆఫీసర్ తేజ, సిడిపిఒ సరోజిని పాల్గొన్నారు. **కొనకనమిట్ల :** గ్రామ అభివృద్ధికి ప్రణాళికలపై ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో సర్పంచులు, ఎంపిటిసిలు, సచివాలయ సిబ్బందికి శిక్షణా తరగతులు ఎంపిపి మోరబోయిన మురళీకృష్ణ ప్రారంభించారు. పంచాయితీ అభివద్ధి ప్రణాళిక 2023-24 కు సంబంధించి మూడు రోజులు శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఓ ఆర్.జనార్ధన్ కోరారు. రిసోర్స్‌పర్సన్స్‌గా నాయిబ్ రసూల్, జి.బాబు, మహేష్‌లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి అక్కిదాసరి ఏడుకొండలు వైద్యాధికారి ఎస్‌పి.బాలయ్య పాల్గొన్నారు. **కొండపి :** గ్రామాలకు అభివృద్ధి పథంలోకి తీసుకొని పోవాల్సిన బాధ్యత ప్రతి గ్రామ సర్పంచ్, పంచాయితీ కార్యదర్శులపై ఉందని స్త్రీశిశు సంక్షేమ స్థాయి సంఘం చైర్మన్ , జడ్‌పిటిసి సభ్యులు మారెడ్డి అరుణ వెంకటాద్రి రెడ్డి అన్నారు. మంగళవారం నాడు కొండపి మండల అభివృద్ధి కార్యాలయంలో గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళిక 2023-24ను గురించి శిక్షణ తరగతులు ఎంపిపి కొండసింగు స్వప్నకుమారి అధ్యక్షత నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అదికారి అన్నపూర్ణ, ఎంపిడిఒ బ్రహ్మయ్య, ఇఒఆర్‌టి వేణు, మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. **పిసిపల్లి :** స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో గ్రామ పంచాయితీ అభివద్ధి ప్రణాళిక 2023-24కు సంబం ధించి ఎంపిటిసిలకు, సర్పంచులకు, మండల స్థాయి అధికారులకు, గ్రామ పంచాయితీ కార్యదర్శులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణకు ముఖ్యఅతిధిగా ఎంపిపి అత్యాల జఫన్య పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ ఎస్.వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ డివి.రమణారెడ్డి, విస్తరణాధికారి డి.నాగమల్లేశ్వరి, ఎపిఓ గడ్డం రాంబాబు పాల్గొన్నారు.

ముండ్లమూరు : గ్రామాభివృద్ధికి ప్రణాళికల తయారీపై నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణా తరగతులను ఎంపిపి సుంకర సునీత మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి ప్రభుత్వం సమగ్ర ప్రణాళిక రూపొందించి అమలు చేయడానికి ఈ శిక్షణా తరగతులు ఎంతగానో ఉపయోగ పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కె.కుసుమ కుమారి, ఇఒఆర్‌డి ఓబులేషు, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ముందస్తు క్రిస్మస్ సంబరాలు

ప్రజాశక్తి- గిద్దలూరు రూరల్

గిద్దలూరు పట్టణంలోని పిఆర్ కాలనీ జీసస్ హోలీ చర్చిలో బుధవారం ముందస్తు క్రిస్మస్ సంబరాలు నిర్వహిస్తున్నట్లు పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ట్రెజరర్ పాస్టర్ జాషువా తెలిపారు. జీసస్ హోలి చర్చ్ ఫాస్టర్ జివి.నారాయణ ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ప్రజాశక్తి-త్రిపురాంతకం

అంబేద్కర్ ఆశయాల కోసం పనిచేద్దామిమని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. త్రిపురాంతకంలో మంగళవారం అంబేద్కర్ వర్ధంతి సంధర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కోట్ల సుబ్బారెడ్డి, సర్పంచ్ పొన్నా వెంకటలక్ష్మి, డిఆర్‌డిఎ పీడీ బాబురావు, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ ఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి స్థానిక సిఐటియు కార్యాలయంలో సిఐటియు మండల కార్యదర్శి ఎనిబర పిచ్చయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు వైటి ఆంజనేయులు, జి రాజారామయ్య, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు పి సుశీల, ఆటో వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ డి చెన్నకేశవులు, మహిళా సంఘం నాయకురాలు నీలం జ్యోతి పాల్గొన్నారు **మార్కాపురం :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను సాధించడానికి అందరూ కృషి చేయాలని మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి సూచించారు. అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలోని బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ, వైస్ చైర్మన్‌లు షేక్ ఇస్మాయిల్, సిహెచ్.అంజమ్మ శ్రీనివాస్‌లతో పాటు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులతో పాటు కమిషనర్ బిఎస్ గిరికుమార్, ఇతర అధికారులు అంబేద్కర్‌కు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా స్థానిక కోర్టు కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం, ఎంపిజె, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి సోమయ్య, మార్కాపురం మండల కార్యదర్శి గుమ్మా బాలనాగయ్య, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం అధ్యక్షులు జవ్వాజి రాజు, కొండేటి నగేష్, ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షులు పందీటి రూబెన్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గాలి వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. **కనిగిరి :** డాక్టర్ బిఆర్ ఆంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని కనిగిరి పట్టణం ఒంగోలు బస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి కనిగిరి పట్టణ టిడిపి ఎస్‌సి సెల్ నాయకులు బుల్లా బాలబాబు ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు నంబుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. **పామూరు:** అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, ఎస్‌సి సెల్ మండడల అధ్యక్షుడు డోలా శేషాద్రి పాల్గొన్నారు. **పొదిలి :** పొదిలి ఆర్‌డిసి డిపో ఆవరణలో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ జె సుందర్ రావు, ఆర్‌టిసి డిపో యూనియన్ నాయకుల ఎసోమయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. పొదిలి ప్రభుత్వ వైద్యశాలలో బిఎస్‌పి నియోజకవర్గ సమన్వయకర్త సంద్రపాటి కాలేబు ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్ర పటానికి ప్రభుత్వ వైద్యులు చక్రవర్తి, ఎస్‌ఐ శ్రీహరి పూలమాలలు వేసి నివాళులర్పించారు. **కురిచేడు :** మండలంలోని పడమర వీరాయపాలెంలో అంబేద్కర్‌వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బెల్లం కోటేశ్వరమ్మ, జడ్‌పటిసి నుసుం వెంకట నాగిరెడ్డి, తహశీల్దారు షేక్ నాగుల్ మీరా, ఎంపిడిఒ భవ్య, ఎంఇఒ వస్త్రాం నాయక్ పాల్గొన్నారు. **ముండ్లమూరు :** అంబేద్కర్ యూత్ , డిబిఆర్‌సి ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. అనంతరం హాస్పిట్‌లోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ కొండయ్య, ట్రాన్స్‌కో విశ్రాంత జెఇఒ సుబ్బారావు, డిబిఆర్‌సి మండల కోఆర్డినేటర్ వెంకట్రావు, దళిత నాయుకుడు పాలపోగు డగ్లస్,ఫిలిప్ రాజు, పాల్గొన్నారు. **పెద్దదోర్నాల :** అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నటరాజ్ సెంటర్ వద్ద ఉన్న

త్రిపురాంతకంలో మాట్లాడుతున్న మంత్రి సురేష్

అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుమ్మా పద్మజ, జడ్‌పిటిసి లతా బాయి, దోర్నాల సర్పంచి చిత్తూరి హారిక, గుమ్మా యల్లేష్, వైసిపి మండల కన్వీనర్ గంటా రమణారెడ్డి, దర్శనం నాగయ్య, ఆరోగ్య మిత్రలు రాంబాబు, మణికుమార్, నాగరాజు పాల్గొన్నారు. **కొండపి :** బడుగుబలహీన వర్గాల కోసం పోరాడిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని వారి ఆశయాలను మనమందరం పాటించాల్సిన అవసరం ఎంతైన ఉందని పిడిసిసి బ్యాంకు చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య అన్నారు. మంగళవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కొండపి వైసిపి కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డపాటి అరుణమ్మ, సొసైటి అధ్యక్షుడు బొక్కిసం ఉపేంద్ర చౌదరి, బి.సుబ్బారావు, దివి శ్రీను, దిశ మెంబర్ డి.వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు. అదే విదంగా కొండపిలోని అంబేద్కర్ యూత్ ఆద్వర్యంలో జరిగిన సభలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కె.జి మస్తాన్ నేతృత్వంలో అంబేద్కర్ వర్ధంతి సభ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరికట్ల కోటిలింగయ్య, జి.మురళి, నాగబూషణం పాల్గొన్నారు. మండలంలోని పెట్లూరు గ్రామంలో ఏసురత్నం ఫౌండేషన్ మరియు గ్రామ సర్పంచి ఆరెతోటి ఝాన్సీరాణి ,ఆరెతోటి బాబూరావు ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వృద్ధులు, చిన్నారులకు పండ్లు, స్వీట్సు, చాకెట్లు పంపిణీ చేశారు. **శింగరాయకొండ :** అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం శింగరాయకొండలో పోలీస్ స్టేషన్ జంక్షన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వైసిపి సీనియర్ నేత తాటిపర్తి చంద్రశేఖర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొండపి మార్కెట్ కమిటీ చైర్మన్ రాపూరి ప్రభావతి, రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ యనమల మాధవి, ఎస్‌ఐ ఫీరోజా ఫాతిమా, రాష్ట్ర జైభీమ్ జాతీయ అధ్యక్షుడు అంబటి కొండలు, ఎంఆర్‌పిఎస్ జిల్లా కన్వీనర్ రావినూతల కోటయ్య మాదిగ, రేణు మాల మాధవ మాదిగ, రాష్ట్ర ముస్లిం మైనారిటీ నాయకులు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ షేక్. లియాఖత్ , కమిటీ సభ్యులు పులగుర కిష్టయ్య, చోప్పర వెంకన్న, టౌన్ వైసిపి కన్వీనర్ షేక్.పటేల్, ఆర్యవైశ్య నాయకులు గుప్తా, డివి సుబ్బారావు, రత్తయ్య, పాల్గొన్నారు. **కొనకనమిట్ల :** స్థానిక గుజ్జుల యలమందారెడ్డి ట్రస్ట్ భవన్‌లో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి అక్కిదాసరి ఏడుకొండలు, ప్రజానాట్యమండలి కళాకారుడు శిగిరం వెంకటేశ్వర్లు, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు నరసయ్య పాల్గొన్నారు. **వెలిగండ్ల :**అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా టిడిపి మండల ఎస్‌సి సెల్ అధ్యక్షుడు గోనా వెంగటయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, తెలుగు మండల యువత అధ్యక్షుడు కర్ణాటి భాస్కర్‌రెడ్డి, ఎస్‌సి సెల్ మండల మాజీ అధ్యక్షుడు, మండల ఐటిడిపి కన్వీనర్ గోనా దేవా పాల్గొన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి రాయల మాలకొండయ్య, ప్రజాసంఘాల నాయకులు పగడాల శక్తిరావు, సురబోయిన రాంప్రసాద్,

మార్కాపురంలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే

వైజయమ్మ, నపేర్ల రత్తమ్మ, రామకష్ణారెడ్డిపాల్గొన్నారు. **కొమరోలు :**డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా గ్రామ సచివాలయంలో అంబేద్కర్ చిత్రం పటానికి జడ్‌పిటిసి సారె వెంకట నాయుడు, ఎంపిపి కావూరి అమూల్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాదెళ్ల వెంగయ్య చౌదరి, బంగారు, విశ్వరూపం, గోల్కొండ సుబాన్, ఎంపిటిసిలు తిరుపతి, రాజు, వెంకటరమణ, పాల్గొన్నారు. **కొత్తపట్నం :** మండల పరిధిలోని ఈతముక్కల గ్రామంలో అంబేద్కర్ వర్ధంతి మేకతోటి కోటేశ్వరావు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మజిల్స్ పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ మగ్బుల్ ఆలీ, కట్ల శాంతి రావు, నలప శ్రీనివాసరావు, కసుకుర్తి శ్రీనివాసులు పాల్గొన్నారు. **మద్దిపాడు :**అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పాలకులు అబాసుపాలు చేస్తున్నారని సిపిఎం మండల నాయకుడు ఉబ్బా వెంకటేశ్వర్లు తెలిపారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా స్థానిక బస్టెండ్ సెంటర్‌లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాకుమాను శశికిరణ్, అచ్యుత్ కుమార్, బత్తులశ్రీను పాల్గొన్నారు. స్థానిక వైద్య ఆరోగ్య కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత డా॥ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ డి మానస ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్‌లు నాగేశ్వరరావు, బాలకోటయ్య శ్రీను పాల్గొన్నారు **యర్రగొండపాలెం :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి సంధర్భంగా మంగళవారం స్థానిక సెంటర్‌లో గల అంబేద్కర్ విగ్రహానికి ఎంపిపి దొంతా కిరణ్ గౌడ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, సర్పంచ్ రామావత్ అరుణాబాయి, వైసిపి నాయకులు బాల చెన్నయ్య, మురళీధర్‌రెడ్డి, కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, తూమాటి చెన్నకేశవులు, తూమాటి రాంబాబు, వెంకటేశ్వరరెడ్డి, బాల గురవయ్య, కాశయ్య, నాసర్‌రెడ్డి, దండా శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. . **హనుమంతునిపాడు** : వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పోతురాజు మంగయ్య, గురునాథం, రాములు, కమిటీ సభ్యులు గాలిమోటు ఏసోపు, కత్తి మత్తయ్య, గ్రామీణ వైద్యుల సంఘం నాయకుడు ఆంధ్రా వినయ్, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి కొమ్మల చిన్నరామయ్య, టైలర్స్ యూనియన్ నాయకులు దార నారాయణ, తాపీ వర్కర్స్ యూనియన్ నాయకులు జక్కుల రమేష, పోలయ్య, అంబేద్కర్‌యూనియన్ నాయకులు దశరథ పాల్గొన్నారు.

నాగులుప్పలపాడు :మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు నాగులుప్పలపాడు ఎంపిపి క్యాంపు కార్యాలయంలో ఎంపిపి నలమలపు అంజమ్మ ఆధ్వర్యంలో, ఉప్పుగుండూరులో పంచాయతీ సర్పంచి దేవరకొండ జయమ్మ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహనికి పులమాలలు వేసి నివాళులర్పించారు కార్యక్రమాల్లో ఉప్పుగుండూరు పంచాయతీ కార్యదర్శి ఎం శ్రీరామ్మూర్తి, వైసిపి నాయకులు నలమలపు కష్ణారెడ్డి, కంచర్ల సుదాకర్ బాబు,పి కోటయ్య, జి అశోక్ ఇస్తర్ల అంజయ్య, మాదాసు రాంబాబు, కె వి సురేష్ బాబు,పి శ్రీను,కె విజయకుమార్ కె డానియ, బి ప్రసన్న పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో రైతులకు అధిక దిగుబడి

ప్రజాశక్తి - కొత్తపట్నం

మండలంలోని ఈతముక్కల యూనిట్ పరిధిలోని మడనూరు గ్రామములో రైతు సాధికారిక సంస్థ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ పార్మింగ్ ఆధ్వర్యంలో ప్రకతి వ్యవసాయ పొలంబడి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రకతి వ్యవసాయ విభాగం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీమతి సుభాషిని, జిల్లా వ్యవసాయ శాఖ సలహా మండల చైర్మన్ ఆళ్ల రవీంద్ర రెడ్డి ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈసందర్భంగా ప్రాజెక్టు మేనేజర్ సుభాషిని మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం గురించి రైతులందరూ తెలుసుకోవాలన్నారు. దీని ద్వారా అధిక దిగుబడులు పొందాలని సూచించారు. ఈ సంద ర్భంగా ఘనజీవామతం డెమో తయారుచేసి చూపించడం జరిగింది. ఈ కార్యకమంలో సలహామండలి చైర్మన్ ఆళ్ల రవీంద్ర రెడ్డి మాస్టర్ ట్రైనర్ నరసింహులు పాల్గొన్నారు

ప్రజాశక్తి

7

బుధవారం 7 డిసెంబర్ 2022

అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం

అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు : కలెక్టర్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం ఒంగోలులోని హెచ్.సి.ఎం. కళాశాల కూడలిలో ఉన్న ఆయన విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఎస్‌పి మల్లిక గర్గ్, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, పలువురు ప్రభుత్వ అధికారులు, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంబేద్కర్ గొప్ప మేధావి, ఆర్థికవేత్త అని కొనియాడారు. రాష్ట్రాలు సమాన అభివద్ధి సాధించాలని ఆశించి ఆర్థిక సంఘాలను ఏర్పాటు చేసిన వ్యక్తి అంబేద్కర్ అని తెలిపారు. ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలను సాధించే బాధ్యత అందరి పై ఉందన్నారు. అంబేద్కర్ ఒక దళిత జాతికి సంబంధించిన వ్యక్తికాదని, దేశ ప్రజలందరికీ సంబంధించిన గొప్ప వ్యక్తని కొనియాడారు .కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారి లక్ష్మా నాయక్, మైనారిటీ సంక్షేమ జిల్లా అధికారి ఝాన్సీ, గిరిజన సంక్షేమ శాఖ అధికారి జగన్నాథరావు, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి అంజల, దళిత సంఘాల నాయకులు నీలం నాగేంద్రరావు.బ్రహ్మయ్య మాదిగ, బిళ్లా చెన్నయ్య పాల్గొన్నారు.

సిఐటియు మహాసభలో మాట్లాడుతున్న ప్రతాప్‌కుమార్

సిఐటియు మండల ద్వితీయ మహాసభ

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

ఇంకొల్లు మండల సిఐటియు మండల రెండో మహాసభ నాగండ్ల సుజాత అధ్యక్షతన ఇంకొల్లు ప్రాథమిక వైద్యశాల ఆవరణలో మంగళవారం జరిగింది. ముఖ్య అతిథిగా బాపట్ల జిల్లా సిఐటియు నాయకులు జి ప్రతాప్ కుమార్ మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనాలు రూ.26 వేలు ఇవ్వాలని, కార్మికులకు పని భద్రత కల్పించాలని, లేబర్ కోడ్స్‌ను కేంద్ర ప్రభుత్వం ఎత్తి వేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని డిమాండ్ చేశారు. అనంతరం సిఐటియు మండల కమిటీ ఏకగ్రీవంగా ఎంపికైంది. మండల కార్యదర్శి నాగండ్ల వెంకట్రావు, అధ్యక్షులుగా పి పుల్లయ్య, సహాయ కార్యదర్శి బి ప్రసాద్, ఉపా ధ్యక్షుడు పి వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు ఎన్ సుజాత, కె సుభాషిణి, సరళ భారతి, శోభారాణి, టి నరశిం హారావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

బస్సు సర్వీసును కొనసాగించాలని ధర్నా

ప్రజాశక్తి-రేపల్లె

రేపల్లె-నిజాంపట్నం 6 గంటల సర్వీసును యథావిధిగా కొనసాగించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్‌ఎఫ్‌ఐ) ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్‌స్టాండ్‌లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు కెవి లక్ష్మణరావు మాట్లాడుతూ రేపల్లె నుంచి నిజాంపట్నం వెళ్లే 6 గంటల సర్వీసు నిలిపివేయడం వల్ల విద్యార్థులు 8 గంటల బస్‌కి వెళ్లాలంటే నిజాంపట్నం చేరే సమయానికి 9 గంటలు అవుతుందని అన్నారు. విద్యార్థులు ఆటోలకి వెళ్ళడానికి డబ్బులు లేక, బస్ పాస్ వుండి కూడా అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. ఆర్టీసీ బస్టాండ్‌లో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు ధర్నా నిర్వహించగా డిపో అధికారులు వెంటనే స్పందించి మంగళవారం సాయంత్రం నుంచి బస్సు సర్వీసులను నడుపుతామని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థులు ధర్నాని విరమించారు. అదే విధంగా లంకేవాని దిబ్బ సర్వీసులు సమయానికి నడపాలని లక్ష్మణరావు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ రేపల్లె పట్టణ నాయకులు బాలనాగులు, హైమశ్రీ, కౌశిక్, చందు, అవినాష్, అనిల్, శివాజీ విద్యార్థులు పాల్గొన్నారు.

జయహో బీసీ మహాసభకు తరలిరండి...

రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ

బిసి ఆత్మీయ సభ గురించి వివరిస్తున్న మోపిదేవి వెంకటరమణ

ప్రజాశక్తి -బాపట్ల జిల్లా

నేడు విజయవాడలోని ఇందిరా గాంధీస్టేడియంలో జరగనున్న బీసీల ఆత్మీయ సదస్సుకు జిల్లా నలుమూలలనుంచి ఆహ్వానం అందుకున్న సదస్సుకు బిసి నేతలు, ప్రజాప్రతినిధులు తరలిరావాలని వైసిపి జిల్లా అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ పిలుపునిచ్చారు. మంగళవారం బాపట్లలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ కులాలకు అత్యున్నత ప్రాధాన్యం ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ అన్నారు. రాజకీయంగా ఐదుగురు బీసీ వర్గానికి చెందినవారిని రాజ్యసభ సభ్యులుగా చేశారని అన్నారు. బిసి వర్గాలకు చెందిన వారు 67 వేల మంది రాష్టంలో వివిధ పదవుల్లో ఉన్నారని చెప్పారు. ఎన్నికల ముందే బీసీ డిక్లరేషన్ ప్రకటించి, అధికారంలోకి వచ్చాక డిక్లరేషన్‌లో చెప్పిన ప్రతి అంశాన్నీ ప్రభుత్వం అమలు చేయడం జరిగిందన్నారు. 7వ తేదీ ఉదయం నుంచి సాయంత్రం వరుకు కొనసాగనున్న సభలో మధ్యాహ్నం 12 గంటలకు సీఎం జగన్ ప్రసంగిస్తారని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొట్టు సత్యనారాయణ, మంత్రి మేరుగ నాగార్జున పాల్గొన్నారు.

జాతీయ అథ్లెటిక్స్ మీట్‌కు ఎంపిక

ప్రజాశక్తి-వేటపాలెం

జాతీయ అంతర్ జిల్లాల అథ్లెటిక్స్ మీట్‌కు ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు మహాత్మ జ్యోతి బా పూలే బీసీ గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి రజని కుమారి తెలిపారు. మంగళవారం విద్యార్థుల అభినందన కార్యాక్రమాన్ని స్కూల్ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రజని కుమారి మాట్లాడుతూ ఉమ్మడి ప్రకాశం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ అంతర జిల్లాల అథ్లెటిక్స్ మీట్ బీహార్ రాష్ట్రంలోని పాట్నాలో జరగనున్నట్లు చెప్పారు. మీట్‌కు సంబంధించి గత నెల 27వ తేదీ చిన్నగంజాం మండలం సోపిరాల మండల ఆఫీసు ఎదురు ప్రాంగణంలో జిల్లా మీట్ నిర్వహించారన్నారు. ఈ పోటీలలో తమ స్కూల్‌కు చెందిన తొమ్మిదో తరగతి చదువుతున్న కె రామ కౌశిక్, పదో తరగతి చదువుతున్న పి ఎల్లయ్యలు అండర్-16 కేటగిరి కింద ఎంపికయ్యారన్నారు. డిస్కస్‌త్రో, హైజెంప్, 1600 మీటర్ల పరుగు పందెంలో ఎంపికైనట్లు వివరించారు.

ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

జాతీయ స్థాయి పోటీలలో కూడా సత్తాచాటి స్కూల్‌కు, జిల్లాకు గుర్తింపు తీసుకొని రావాలని విద్యార్థులకు సూచిస్తూ అబినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ పిఇటి కె మమత పాల్గొన్నారు.

డ్రగ్స్ మాఫియాకు కేరాఫ్‌గా రాష్ట్రం

అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి- సంతమాగులూరు

వైకాపా అధికారంలోకి వచ్చిన నాటి నుండి మద్యం, డ్రగ్స్ మాఫియాకు కేరాఫ్ అడ్రస్‌గా రాష్ట్రం మారిందని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. మంగళవారం మండలంలోని కొమ్మాలపాడు గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ, వైకాపా నేతల కనుసన్నల్లోనే గ్రామ గ్రామాన బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి అదనపు ధరలకు మద్యం అక్రమంగా విక్రయిస్తున్నారని అన్నారు. నాకు జగన్ రెడ్డి కేవలం ఫైవ్ స్టార్ హెూటళ్ళకు మాత్రమే పరిమితం చేస్తానన్న మద్యం నేడు సొంత పార్టీ నేతలు వాడవాడలా విచ్చలవిడిగా అమ్మకాలు సాగిస్తూ లక్షలు ఆర్జిస్తున్నారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో మందు ధర క్వార్టర్ బాటిల్ 60 రూపాయలు ఉంటే, ఇప్పుడు వైసీపీ ప్రభుత్వ పాలనలో దాన్ని 220 రూపాయలు చేశారన్నారు. మద్యం కొత్త పాలసీ పేరుతో వైసిపి ప్రభుత్వం గత మూడున్నర ఏళ్లలో 77 వేల కోట్ల రూపాయల మద్యం వ్యాపారం చేసిందన్నారు. వైకాపా నేతల ఆధ్వర్యంలోనే అప్పుడు రాష్ట్రంలో ఇటు నియోజకవర్గంలో మద్యం వ్యాపారం పెద్ద ఎత్తున జరుగుతోందన్నారు. వారికి సంబంధించిన కంపెనీల కల్తీ బ్రాండులను ప్రజలకు అమ్మి, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని తెలిపారు. దీంతో వేలాదిమంది కల్తీ మద్యానికి ప్రాణాలు కోల్పోయి, వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. మద్యం వ్యాపారం వెనుక ఉన్న సూత్రధారులు, పాత్రధారులను ప్రజల ముందు దోషులుగా నిలబెట్టాలని డిమాండ్ చేశారు. రైతాంగానికి సాగరు నీరు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. రైతన్నల మోటార్లకు మీటర్లు పెడుతూ,

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవికుమార్

రైతుల మెడకు ఉరితాడు బిగిస్తున్నారన్నారు. రైతు భరోసా కింద ఏడాదికి ఒకే దఫాలో రు 12,500 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి మూడు దఫాల లో రు 7,500 రూపాయలు మాత్రమే చెల్లిస్తూ మోసం చేశారని గుర్తు చేశారు. కేంద్రం ఇచ్చే 6 వేల రూపాయలను కూడా తమ ఖాతాలు వేసుకొన్నారన్నారు. ఒక్కో రైతుకు ఏడాదికి రూ రైతు రుణమాఫీ రద్దు చేసి 6 వేల రూపాయలు చొప్పున ఐదేళ్లకు 30 వేల రూపాయలు నష్టపోతున్నారని తెలిపారు. రైతు రుణమాఫీ రద్దు చేసి అన్నదాతలకు ద్రోహం చేసిన ఘనత వైకాపా దే అన్నారు. ముస్లిం మైనార్టీల కు సంబంధించి మూడేళ్లుగా దుల్హన్ పథకాన్ని మూలాన పెట్టారన్నారు. ఆడపిల్లల పెళ్లిళ్ల తల్లిదండ్రులకు భారం కాకూడదన్న ఉద్దేశంతోనే దుల్హన్ పథకాన్ని దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టారన్నారు. మైనార్టీలకు ఎన్టీఆర్ విదేశీ విద్యోన్నతి పథకం ద్వారా విదేశాలలో విద్యను అభ్యసించేందుకు ప్రతి విద్యార్థికి 15 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వం దే అన్నారు. వైకాపా ప్రభుత్వం ఇష్టానుసారంగా పనులు పెంచేసి ప్రజల నెత్తిన ధరల భారం మోపడం మినహా, చేసింది ఏమీ లేదని రవికుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తేలప్రోలు రమేష్, మోతాదు బాషా, మాజీ ఎంపీపీ సన్నె బోయిన ఏడుకొండలు, ధూపాటి ఏసోబు, కొనికి శ్రీనివాసరావు, దేవా పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో సమస్యలను పరిష్కరిస్తాం

పంచాయతీ ప్రత్యేకాధికారి కాశీవిశ్వనాథం

ప్రజాశక్తి-వేటపాలెం

మండల పరిధిలోని అక్కాయపాలెం పంచాయతీ పరిధిలోని మదర్ థెరిసా కాలనీలోని సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని పంచాయతీ ప్రత్యేకాధికారి ఐ కాశీవిశ్వనాథం తెలిపారు. మంగళవారం ఆయన మదర్ థెరిసా లేఅవుట్‌ను పరిశీలించారు. లబ్ధిదారులకు పట్టాలు మంజూరు చేసి చాలాకాలం అయినందున సత్వరమే గృహ నిర్మాణాలను పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.లబ్ధిదారుల నుంచి తన దృష్టికి వచ్చిన సమస్యలను ఉన్నాతాధికారుల నివేదించి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

సీతయ్య మృతి పట్ల ఏలూరి సంతాపం

ప్రజాశక్తి-చిన్నగంజాం

కడవకుదురు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సొసైటీ డైరెక్టర్ నక్కల సీతయ్య మృతి పట్ల తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు గారు సంతాపం తెలిపారు. ఆయన మరణం పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సీతయ్య మరణం తెలుగుదేశం పార్టీకి కుటుంబ సభ్యులకు తీరని లోటన్నారు. తెలుగుదేశం పార్టీ నిబద్ధత కలిగిన ఒక నాయకుడిని కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు.

ఇంకొల్లులో 'గడప గడపకూ'

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

ఇంకొల్లు గ్రామ సచివాలయం-2 పరిధిలో 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని వైసిపి పర్చూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి రావి రామనాథం బాబు నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్ర ప్రజలకు సముచిత స్థానం లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వైసీపీ నేతలు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న అశోక్‌రెడ్డి

జగన్ హఠావో... బీసీ బచావో...

టిడిపి ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్ రెడ్డి

ప్రజాశక్తి - గిద్దలూరు

రాష్ట్రంలో వైకాపా తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలిపేందుకు తెలుగుదేశం పార్టీ చేపట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా 4వ రోజు టిడిపి ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్ రెడ్డి కంభం మండలం ఎర్రబాలెం గ్రామంలో నిర్వహించారు. గ్రామానికి విచ్చేసిన ముత్తుముల అశోక్ రెడ్డికి గ్రామ మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు..ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తోట శ్రీను ప్రధాన కార్యదర్శి ఆరేపల్లి మల్లికార్జున పార్లమెంట్ కార్యదర్శి కేతం శ్రీనివాసులు రాష్ట్ర ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి మరియు క్లస్టర్ ఇంచార్జ్ గోన చెన్నకేశవులు చేగిరెడ్డి చిన్న వెంకట రెడ్డి గుంటిక శ్రీనివాసులు మండల మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ ఖమర్ నారిశెట్టి కరుణాకర్ పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి చప్పిడి మహేష్ చప్పిడి బుజ్జి అలవల ప్రసాద్ పాలువాయి మురళి దూదేకుల ఖాదర్ చమన్ షేక్ జిలాని ఫ్రూట్స్ షేక్ అస్వక్ షేక్ ఇబ్రహీం షేక్ బషీర్ షేక్ ఇస్మాయిల్ షేక్ డి.సి.బాబు తెలుగు యువత ఉపాధ్యక్షుడు సయ్యద్ మాజ్ రామకష్ణ మిట్ట ప్రసాద్ లక్ష్మిరెడ్డి ఐటీడీపీ అధ్యక్షులు ఆర్షద్ టి.ఎన్. ఎస్. ఎఫ్ అధ్యక్షులు జూనియర్ గౌస్ పార్లమెంట్ బెస్త సాధికార సమితి అధ్యక్షులు బొందలపాటి వెంకటేశ్వర్లు నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు గుర్రం డానియేలు యూనిట్ ఇంచార్జ్ ఖాద్రి ఖాసీం మరియు టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓట్ల నమోదు

అక్రమాలు సరిచేయాలి: సిఐటియు

మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల నమోదు అక్రమాలు సరిచేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన పాత్రికేయుల సమావేవంలో గంటెనపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ తూర్పు రాయల శాసనమండలి నియోజకవర్గం ఓట్ల నమోదులో అక్రమాలను సరిచేయాలని, బోగస్ ఓట్లను తొలగించాలని డిమాండ్ చేశారు. అక్టోబర్ 1 నుండి నవంబర్ 7 వరకు తొలి విడత జరిగిన ఓట్ల నమోదులో టీచర్ల ఓట్ల నమోదులో ప్రైవేట్ విద్యాసంస్థలలో ఉపాధ్యాయుల ఓట్లు నమోదులో అక్రమాలు జరిగాయన్నారు. అలాంటివి జిల్లాలో 253 ఓట్లు గుర్తించామని, పాఠశాలలో పనిచేస్తూ డైస్ రికార్డ్‌లో నమోదు కాని ఉపాధ్యాయుల పేర్లు టీచర్స్ ఓటర్లుగా నమోదు జరిగిందన్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం మూడు సంవత్సరాలు సర్వీస్ ఉన్న వారికి మాత్రమే ఓటు అవకాశం ఉందన్నారు. అలా కాకుండా సంవత్సరం పూర్తి చేసిన వారికి కూడా ఓటు అవకాశం ఇచ్చారని, ఇది అక్రమాలకు పాల్పడడమేనని తెలిపారు. ఈ ఓట్లను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ పోర్టల్ లో లేని అనేక పేర్లు ఓటర్ల జాబితాలో ఉన్నాయని, పట్టభద్రుల శాసన మండలి ఓట్ల నమోదులో సైతం బోగస్ సర్టిఫికెట్స్ పెట్టి ఓట్ల నమోదు చేయించారన్నారు. ఎక్కువ శాతం రెండుసార్లు మూడుసార్లు పేర్లు నమోదు జరిగాయని, వాటిని తొలగించాలని, ఓటర్ల జాబితా సరిచేయాలన్నారు. పూర్తిస్థాయిలో బిఎల్ఒలు ఇంటింటికి తిరిగి పరిశీలన చేయకుండానే నమోదు జరిగిందని, ఈ అక్రమాలపై పూర్తిస్థాయి విచారణ జరపాలన్నారు. ఓటర్ల నమోదు ప్రక్రియ సరిజేయాలని, బోగస్ ఓట్లను తొలగించాలన్నారు. ఒక ఐఎఎస్ అధికారితో విచారణ చేపట్టాలని జిల్లా ప్రజాసంఘాల తరపున డిమాండ్ చేశారు. సమావేశంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ జయప్రకాష్, ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోషియేషన్ అధ్యక్షులు జి శేషయ్య, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి పి శ్రీనివాసరావు , స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు బివి రావు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్ పాల్గొన్నారు.

సమానత్వం కోసం పోరాడిన అంబేద్కర్

అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సమాజంలో మహిళా సమానత్వం సాధించబడాలని అవిశ్రాంతంగా పోరాడిన యోధుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి తెలిపారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఐద్వా ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ మనువాద భావజాలంతో కూడిన హిందూ మతం స్త్రీలకు సమానత్వాన్ని నిరాకరించిందన్నారు. జాతీయ ఉద్యమంలో భాగంగా మహిళా సమానత్వ లక్ష్యాలు ముందుకు వచ్చాయని నవభారత రాజ్యాంగ నిర్మాతలు మహిళలకు సమానత్వం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని భావించారన్నారు. భారత సమాజంలో పురుషులకే పరిమితమైన ఆస్తి హక్కు ను స్త్రీలకు కల్పించాలని, విద్యా, ఉపాధి, రాజకీయ రంగాలలో మహిళలకు పురుషులతో సమానంగా ప్రాతినిధ్యం కల్పించాలని అంబేద్కర్ పోరాడారన్నారు. నేటి పాలకులు అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని విస్మరించి మహిళలను అణగదొక్కే మనువాద భావజాలాన్ని నెత్తికెత్తుకున్నారని విమర్శించారు. అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడుస్తూ ఆయన విగ్రహాలకు మహిళా సమానత్వానికి వ్యతిరేకంగా వ్యవహరించే పాలకులు దండలు వేయటం సిగ్గుచేటని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఐద్వా నగర అధ్యక్షురాలు బి గోవిందమ్మ, నాయకులు కె రాజేశ్వరి, జి.కళ్యాణి పాల్గొన్నారు.

తెలుగుదేశం నాయకుల భిక్షాటన

భిక్షాటన చేస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి- ఒంగోలు కలెక్టరేట్

వైసిపి ప్రభుత్వ హయాంలో బిసిలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఒక్కరూపాయి ఇవ్వకపోవటాన్ని నిరసిస్తూ టిడిపి నాయకులు భిక్షాటన చేశారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధనరావు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ బీసీ నాయకుల ఆధ్వర్యంలో స్థానిక అద్దంకి బస్టాండ్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద నుండి బిక్షాటన సాగించి దాదాపు పదివేల రూపాయలు బిక్షాటన చేసి బిసి కార్పొరేషన్ నిధుల కోసం బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్‌కి అందజేయనున్నారు. కార్యక్రమంలో ఒంగోలు నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొఠారి నాగేశ్వరరావు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి పొదిలి శ్రీనివాసరావు, రాష్ట్రబిసి సెల్ నాయకులు గేనం సుబ్బారావు, తమ్మిశెట్టి రమాదేవి, ఆవుల శ్రీనివాసరావు, టి.అనంతమ్మ పిల్లుట్ల సుధాకర్, కార్పొరేటర్ అంబూరి శ్రీనివాస్, జూటూరి కష్ణ పెద్దిశెట్టి వరలక్ష్మి, నిడమానూరు రమేష్, తోక వీరయ్య, కుంచాల శ్రీనివాసరావు, కొక్కిల గడ్డ లక్ష్మి, పి.దుర్గ మల్లేశ్వరి, పి. సుజాత, తెలుగుదేశం నాయకులు కామేపల్లి శ్రీనివాసరావు, బండారు మదన్ దాయనేని ధర్మ పాల్గొన్నారు

తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో

వరి కోతలు వాయిదా వేసుకోవాలి

జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొట్టు సత్యనారాయణ

అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి సత్యనారాయణ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో ఖరీఫ్ పంటలు చేతికి వచ్చే దశలో ఉన్నాయని, రాబోయే 3 రోజుల్లో తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, రైతులు వరి కోతలు ప్రస్తుత పరిస్థితుల్లో కొన్ని రోజులు వాయిదా వేసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొట్టు సత్యనారాయణ సూచించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన సమావేశం హాలులో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లాను అన్ని రంగాల్లో సమర్ధవంతంగా అభివృద్ధి చేసే దిశగా జిల్లా యంత్రాంగాన్ని సమాయత్తం చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం విజయవంతంగా జరుగుతోందన్నారు. జిల్లాలో గడపగడపకూ.. కార్యక్రమంలో మంజూరు చేసిన పనుల పురోగతిలో ఉన్నాయన్నారు. జిల్లాలో ఆక్వారంగాన్ని అభివద్ధి చేయడానికి ముఖ్యమంత్రి చర్యలు తీసుకున్నారన్నారు. అయితే ప్రతిపక్షాలు అనవసరమయిన రాద్ధాంతం చేస్తున్నాయన్నారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్ లో 1లక్షల 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్య సేకరణ చేయడానికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో దళారీ వ్యవస్థ లేకుండా రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించి రైతుభరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. జిల్లాలో జల జీవన్ మిషన్ పథకం కింద సాగునీటి కాలువల పనులు చేపట్టడానికి టెండర్లు పిలవడం జరిగిందని త్వరలో పనులు ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. సమావేశంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున, జిల్లా కలెక్టర్ విజయ కష్ణన్, జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు కరణం బలరామ కష్ణమూర్తి, అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కష్ణ చైతన్య, పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జి రావి రామనాధంబాబు పాల్గొన్నారు.

అంబేద్కర్‌కు నివాళి

జిల్లా అభివృద్ధి మండలి సమీక్షా సమావేశంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు ఘనంగా నివాళులర్పించారు.

మోడీ ప్రభుత్వ విధానాలతో

రాజ్యాంగ మౌలిక లక్ష్యాలకు విఘాతం

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ విమర్శ

అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఉన్నత లక్ష్యాలతో మహోన్నత భావాలు కలిగిన రాజ్యాంగ నిర్మాతలు రూపొందించిన భారత రాజ్యాంగం మౌలిక లక్ష్యాలకు మోడీ ప్రభుత్వం తీవ్ర విఘాతం కలిగిస్తోందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నెరుసుల వెంకటేశ్వర్లు, కంకణాల ఆంజనేయులు తెలిపారు. మంగళవారం భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా స్థానిక హెచ్‌సిఎం కళాశాల ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యం, లౌకిక తత్వం, సామ్యవాదం, గణతంత్రం, సార్వభౌమత్వం అనేవి భారత రాజ్యాంగ మౌలిక లక్ష్యాలన్నారు. వీటన్నింటిని మోడీ ప్రభుత్వం ధ్వంసం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సంపదను, ప్రకతి వనరులను కార్పోరేట్ శక్తులకు అప్పనంగా కట్టబెట్టి, వారు అందించిన అక్రమ నిధులతో హోల్ సేల్‌గా శాసనసభ్యులను కొనుగోలు చేసి ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ప్రభుత్వాలను కూల్చి వేస్తున్నారన్నారు. కులం, మతం, ప్రాంతీయ తత్వాలకతీతంగా మన రాజ్యాంగం లౌకిక తత్వాన్ని బోధిస్తుందని, సనాతన సాంప్రదాయాలను, మూఢత్వాన్ని నిర్మూలించాలని మతసామరస్య, శాస్త్రీయ భావాలు దేశంలో పరిఢవిల్లాలని రాజ్యాంగ నిర్మాతలు కోరుకున్నారన్నారు. సమానత్వం, సోదర భావం, సమసమాజ లక్ష్యాలుగా భారత రాజ్యాంగం రూపొందించబడితే నేడు అధికారం కోసం అన్ని విలువలను తుంగలో తొక్కి అడ్డగోలుగా పాలన సాగిస్తున్నారన్నారు. భారత్ సార్వభౌమత్వం కలిగిన దేశంగా ఎదగాలని ఆశిస్తే అమెరికాకు, సామ్రాజ్యవాదులకు జూనియర్ భాగస్వామిగా దేశాన్ని దిగజారుస్తున్నారని, ప్రజాస్వామిక వాదులందరూ ఈ విధానాలను ప్రతిఘటించాలని వారు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కంకణాల వెంకటేశ్వర్లు, అన్నవరపు శేషారావు పాల్గొన్నారు.

'స్వామి'ని అడుగడుగునా అడ్డుకున్న పోలీసులు

శింగరాయకొండ ఆసుపత్రి వద్ద 'ఇదేమి కర్మ..' ఆందోళన

ఎమ్మెల్యే స్వామిని అడ్డుకుంటున్న పోలీసులు

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఇదేమి కర్మ కార్యక్రమం నిర్వహించారు. కొండపి శాసన సభ్యులు డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి హాజరై.. ముందుగా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి.. అక్కడ ఉన్న వసతులను పరిశీలించారు. గతంలో ప్రభుత్వ ఆసుపత్రిని 30 పడకలుగా ఉన్నత శ్రేణిలో ఉంచారని . ప్రస్తుతం ఆసుపత్రి పరిస్థితి నాలుగు పడకలకే పరిమితమైందన్నారు. అక్కడ సిబ్బంది కొరతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఆసుపత్రిలో ఉన్న డాక్టర్ చైతన్య కష్ణ ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఇదేమి కర్మ అంటూ ఆసుపత్రి ముందు ఆందోళన నిర్వహించారు. అక్కడ నుంచి ర్యాలీగా బయలుదేరుతుండగా శింగరాయకొండ పోలీసులు తెలుగుదేశం ర్యాలీని అడ్డుకున్నారు. ఎస్సై ఫిరోజా ఫాతిమా ఆధ్వర్యంలో ర్యాలీని ఆసుపత్రి నుంచి కందుకూరు రోడ్డు వరకు అడ్డుకోవడం జరిగింది. ర్యాలీలో నిర్వహించిన డిజె సౌండ్ బాక్స్‌లను ఆపివేయాలంటూ పోలీసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడికి వచ్చిన శాసనసభ్యులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి వాళ్లు నడిరోడ్డులో సభలు, సమావేశాలు పెడితే పోలీసులు ఏం చేస్తున్నారని నిలదీశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సైతం పోలీసుల తీరుపై మండిపడ్డారు. ఎమ్మెల్యే మాట్లాడేటప్పుడు పోలీసులు మైకులు ఆపివేయటం, ఫొటోలు తీస్తుండటంతో ఎమ్మెల్యే ఆగ్రహించి.. చేతనైతే కేసులు పెట్టుకోవాలంటూ గట్టిగా నిలదీశారు. అనంతరం కందుకూరు రోడ్డు వద్ద ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు పూలమాల వేసి.. పోలీస్‌స్టేషన్ వద్దకు చేరుకున్నారు. అక్కడ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి.. నివాళులర్పించారు. అక్కడ రోడ్డుపై 'ఇదేమి కర్మ' అంటూ సభ నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వేల్పుల సింగయ్య, చీమకుర్తి కష్ణ, మించల బ్రహ్మయ్య, సన్నిబోయిన శ్రీనివాస్‌నాయుడు, కూనపు రెడ్డి వెంకట సుబ్బారావు, ఎస్.కె సనావుల్లా, ఎస్కే యస్‌దాని, కల్లగుంట నరసింహ, మందలపు గాంధీచౌదరి, చీమకుర్తి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.